
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నాగర్‌కర్నూల్
మంగళవారం 22, ఆగస్టు 2017 | పేజీలు 20





శిక్షణా శిబిరం ప్రారంభోత్సవ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

మెరుగైన సేవలందిస్తేనే..
జన్మకు సార్థకత

- కలెక్టర్ ఇ.శ్రీధర్
- అధికారులకు ఇ-లర్నింగ్ శిక్షణ ప్రారంభం
- 15 మాడ్యూల్స్‌లో మూడు రోజుల తర్ఫీదు
- 60 రోజుల తర్వాత పరీక్ష నిర్వహణ
- ఉత్తీర్ణులైన వారికి ధ్రువపత్రం

20

కపిలవాయి లింగమూర్తికి..
దేవులపల్లి పురస్కారం



- ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం
- 24న హైదరాబాద్‌లో అవార్డు ప్రదానోత్సవం
- పాలమూరు సాహితి, జిల్లా కవుల హర్షం

- వైద్య విధాన పరిషత్‌లో విలీనం
- మారుమూల గ్రామాల ప్రజలకు ప్రయోజనం
- అందుబాటులోకి రానున్న ఆధునిక వైద్యం
- జిల్లాలో నాలుగు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల స్థాయి పెంపు
- వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం ల్యాబ్‌ల ఏర్పాటు
- ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్న జిల్లా అధికారులు

సీహెచ్‌సీలకు..
మహార్దశ


3



వైద్యవిధాన పరిషత్‌లో విలీనం కానున్న అచ్చంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్

కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు వైద్య విధాన పరిషత్ లో విలీనం కానున్నాయి. అమ్రాబాద్, అచ్చంపేట, లింగాల, కొల్లాపూర్ సీహెచ్ సీల స్థాయి పెరగనుంది. ఆయా కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణకు అవసరమైన ల్యాబులను కూడా ఏర్పాటు చేయనున్నారు. గైనకాలజిస్టు, చిన్నపిల్లల స్పెషలిస్టు, మత్తు డాక్టర్లతో పాటు వివిధ రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించడానికి ఆయా విభాగాల్లో నిష్ణాతులైన సిబ్బందిని నియమించనున్నారు. దీనివల్ల జిల్లాలోని కొల్లాపూర్, అచ్చంపేట ఏజెన్సీ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. విలీనానికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి కె.సుధాకర్‌లాల్ తెలిపారు.

● నాగర్‌కర్నూల్, ఆంధ్రజ్యోతి



చెంచులక్ష్మికి..
దిక్కెవరు?

మధ్య పేజీల్లో..



- శిథిలావస్థలో ప్రదర్శన శాల
- 2008లో మ్యూజియం ఏర్పాటు
- దెబ్బతిన్న చెంచుల ప్రతిమలు, కళాఖండాలు
- పునరుద్ధరణకు రూ.30 లక్షలు
- ప్రభుత్వానికి అధికారుల ప్రతిపాదనలు

చెంచుల జీవన శైలిని ప్రతిబింబించే ప్రదర్శన శాల ఇది.. ఆనాటి వాయిద్యాలు.. వారు ఉపయోగించిన ఆయుధాలు.. గిరిజనుల ప్రతిమలు.. వారు నివసించిన గుహల ప్రతిరూపాలు తదితర అపురూప కళాఖండాలున్న చెంచులక్ష్మి మ్యూజియం కళతప్పుతోంది. మన్ననూరులో శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కన, దాదాపు రూ.20 లక్షల వ్యయంతో రూపొందించిన ఈ ప్రదర్శనశాలను 2008లో ప్రారంభించారు. కొంతకాలం పర్యాటకులను ఆకట్టుకున్నా, నిర్వహణా లోపంతో శిథిలావస్థకు చేరుకుంటోంది. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు. ● అచ్చంపేట

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

రోడ్ల అభివృద్ధికి కృషి

● ఆర్‌అండ్‌బీ డీఈ బి. దేశ్యానాయక్



అచ్చంపేట: డివిజన్‌లో ఆర్‌అండ్‌బీ రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు డీఈ బి.దేశ్యానాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల విస్తరణ, కొత్తరోడ్ల నిర్మాణాలకు, భవనాలకు, బ్రిడ్జిలకు కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తోందని మంగళవారం ఆంధ్రజ్యోతికి తెలిపారు.

పాతరోడ్ల విస్తరణకు ఎన్ని నిధులు మంజూరయ్యాయి ?

అచ్చంపేట-రాకొండ, అచ్చంపేట-లింగాల, కొల్లాపూర్-లింగాల, తెలకపల్లి నుంచి లింగాల వరకు పాత రోడ్ల విస్తరణ కోసం ప్రభుత్వం నుంచి దాదాపు రూ.66 కోట్ల 45 లక్షల నిధులు మంజూరయ్యాయి.

విస్తరణ పనులు ఎక్కడెక్క చేపట్టారు?

అమ్రాబాద్ నుంచి ఇప్పలపల్లివరకు 10 కిలోమీటర్ల వరకు రూ. 12కోట్లు కేంద్ర, రాష్ట్ర నిధులు (సీఆర్ఎఫ్) మంజూరయ్యాయి. వీటితో పనులు చేపట్టాం.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మాణానికి ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి ?

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ భవన నిర్మాణానికి కోటి రూపాయలు రాష్ట్ర నిధులు విడుదలయ్యాయి. పనులు కూడా ప్రారంభించాం.

ప్రస్తుతం పనులు ఎలా సాగుతున్నాయి ?

రాకొండ నుంచి ఉప్పునుంతలమీదుగా అచ్చంపేటవరకు రోడ్డు వెడల్పు పనులు 28.2 కిలోమీటర్లు పనులు నడుస్తున్నాయి. కొత్త రోడ్ల 20.2 కిలోమీటర్ల వరకు రూ. 25కోట్ల నిధులు అవసరమని ప్రభుత్వానికి నివేదిక పంపాం

అచ్చంపేట డివిజన్‌లో కొత్త బ్రిడ్జిలను నిర్మిస్తున్నారా?

లింగాల నుంచి కొల్లాపూర్‌కు మధ్యలో నాబార్డు నిధులతో బ్రిడ్జి నిర్మాణంకోసం రూ. 2కోట్ల10లక్షల నిధులు మంజూరు అయ్యాయి.

పాత బ్రిడ్జిల పనులు ఏ దశలో ఉన్నాయి?

అచ్చంపేట మండలంలో పాతబ్రిడ్జిలు 3 ఉన్నాయి అవి బొమ్మన్‌పల్లి, సిద్దాపూర్, ఘణపూర్ సమీపంలో ఉన్న బ్రిడ్జిలు. వీటిని ఏప్రిల్ చివరివరకు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ నిర్మాణాలకు రూ. 4కోట్ల56లక్షల నిధులతో ఏర్పాటు చేశాం.

సబ్‌డివిజన్ పరిధిలో ఎంతమంది ఏఈలు ఉన్నారు ?

అచ్చంపేట సబ్‌డివిజన్ పరిధిలో ముగ్గురు ఏఈలు ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే ఉన్నారు. మరొకరు జిల్లా కేంద్రంలో శిక్షణ పొందుతున్నారు

జిల్లా పరిషత్ రోడ్డును ఆర్‌అండ్‌బీకి బదలాయించారా ?

జిల్లా పరిషత్ నుంచి మూడు రోడ్లను ఆర్‌అండ్‌బీకి (58 కిలోమీటర్ల) బదలాయించారు. వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి స్టేజీ వరకు అక్కడ నుంచి ఉప్పునుంతల వరకు కొండారెడ్డిపల్లి నుంచి పోల్కంపల్లి, దిండిచింతపల్లి, కాంసానిపల్లి, దిండి నుండి ఉల్పర, తిప్పారెడ్డిపల్లి, గాజర, ఉమ్మాపురం, చింతపల్లి మిట్టసదగోడు వరకు దిండిచింతపల్లి నుంచి వంగూరు మండల కేంద్రం నుంచి మాచినేనిపల్లి వరకు రోడ్డు పనులు జరుగుతున్నాయి. కొండారెడ్డిపల్లి నుంచి డిండి చింతపల్లి వరకు నేషనల్ హైవే పనులను ఆర్‌అండ్‌బీకి బదలాయించారు. మూడు బ్రిడ్జి పనులు పూర్తి అయ్యాయి. దాని మీదుగా ప్రయాణికులు, వాహనదారులు రాకపోకలు సాగించవచ్చు.

సమాజ సేవే ఊపిరి

● 56 ఏళ్లలో 65 సార్లు రక్తదానం
● హరితహారం, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ
● అంతర్జాతీయ స్థాయిలో జూలూరి రమేష్‌బాబుకు గుర్తింపు
● పలు ప్రశంసాపత్రాలు కైవసం



కల్వకుర్తి అర్బన్: సామాజిక సేవే లక్ష్యంగా వాసవీక్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు ముందుకు సాగుతున్నారు. తన 56 ఏళ్ల వయసులో 65 సార్లు రక్తదానం చేసి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. వాసవీక్లబ్ డిస్ట్రిక్ గవర్నర్‌గా తన పరిధిలో వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. 2000-01 సంవత్సరంలో వాసవీక్లబ్ చార్టర్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఈయన సమాజ ఉద్ధరణకు నడుం బిగించారు. 2001-02లో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా పలు సేవలందించి మన్ననలు పొందారు. 2011-12లో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్‌గా పనిచేసి అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. ప్రస్తుతం వాసవీక్లబ్ వీ102ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా కొనసాగుతూ.. నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, మహబూబ్‌నగర్, హైదరాబాద్, రాయిచూర్, తాండూర్ జిల్లాల్లో వాసవీ క్లబ్ సేవలను పర్యవేక్షిస్తున్నారు. అలాగే హరితహారంలో మొక్కలు నాటడం, డిండిలోని గో సంరక్షణశాల ఏర్పాటులో విశేష పాత్ర పోషించారు. వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతో మందికి ఉచితంగా మందులు, వైద్యం అందించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుబేల్లా టీకాపై విస్తృత ప్రచారం నిర్వహించారు. మంగళవారం రమేష్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని వాసవీక్లబ్, లయన్స్ క్లబ్, ఆర్యవైశ్యల సంఘాల ఆధ్వర్యంలో మెగా రక్తదాన, మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే వృద్ధులకు దుస్తుల పంపిణీ చేయనున్నారు.



హరితహారంలో మొక్కలు నాటుతున్న జూలూరి రమేష్‌బాబు (ఫైల్)



కల్వకుర్తిలో గాంధీజీ విగ్రహాన్ని ప్రారంభిస్తూ..



గోమాతకు తులాభారం నిర్వహిస్తున్న సభ్యులు(ఫైల్)

నందనవనంలా కల్వకుర్తి కోర్టు ఆవరణం

● 2004లోనే మొక్కల పెంపకం చేపట్టిన న్యాయమూర్తులు
● సొంత డబ్బులు వెచ్చించి కంటి పాపలా సంరక్షణ

కల్వకుర్తి అర్బన్: కల్వకుర్తి పట్టణ నడిబొడ్డున ఉన్న జూనియర్ సివిల్‌కోర్టు ఆవరణం పచ్చదనానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. ఐదెకరాల విస్తీర్ణంలో పచ్చని చెట్లు ఏపుగా పెరిగి ఆహ్లాద వాతావరణాన్ని ఇస్తున్నాయి. 2004లో జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేసిన రమణమూర్తి ప్రోద్భలంతో న్యాయవాదులు కోర్టు ఆవరణలో మొక్కల పెంపకాన్ని ప్రారంభించారు. అప్పట్లో కోర్టు ఆవరణానికి ప్రహరీ లేకపోవడంతో చెట్ల సంరక్షణ ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని గమనించిన అప్పటి ఎమ్మెల్యే గుర్కాజైపాల్ యాదవ్, కల్వకుర్తి సర్పంచ్ ఆనంద్ కుమార్ ఆలోచనలతో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.15 లక్షలు వెచ్చించి కోర్టు చుట్టూ ప్రహరి నిర్మించారు. నీటి వసతి లేకపోవడంతో నాటిన చెట్లు కళ్ల ముందే ఎండిపోవడాన్ని చూడలేని న్యాయవాదులు రూ.2లక్షల వరకు వెచ్చించి చెట్లను కాపాడారు. వర్షాభావ పరిస్థితులు ఉండటంతో ట్యాంకర్ల ద్వారా నీటిని పోయించి చెట్లను సంరక్షించుకున్నారు. నేడు ఆ చెట్లు గుబురుగా పెరిగి నందనవనాన్ని తలపిస్తున్నాయి. గత వేసవిలో చెట్లకు నీటి సదుపాయం కల్పించేందుకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తన నిధులతో బోరును వేయించి మోటార్‌ను అమర్చారు. పలు కేసుల పరిష్కారం కోసం కోర్టుకు వచ్చే కక్షిదారులు, జైలు సందర్శకులు, జూనియర్ కళాశాల విద్యార్థులు మధ్యాహ్న సమయంలో ఈ చెట్ల కింద కూర్చుని ఆహ్లాద వాతావరణాన్ని ఆస్వాదిస్తూ భోజనం చేస్తున్నారు. కల్వకుర్తి డివిజన్‌లో ఇంత భారీ స్థాయిలో వనసంరక్షణ ఎక్కడాలేదు. కల్వకుర్తి బార్ అసోసియేషన్ న్యాయవాదులు, న్యాయమూర్తుల సమష్టి కృషితోనే ఇదంతా సాధ్యమైంది. వాతావరణం కాలుష్య నివారణకు సొంత డబ్బులు వెచ్చించి చెట్లను పెంచి హరితహారం లక్ష్యాన్ని నెరవేర్చి ఆదర్శంగా నిలిచారు.



చెట్లతో పచ్చదనం సంతరించుకున్న కోర్టు ఆవరణం



కల్వకుర్తి కోర్టు ముఖద్వారం

రేపటి నుంచి ఎస్‌జీఎఫ్ సెలక్షన్స్

ఊర్కొండ: ఊర్కొండపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో బుధవారం నుంచి మండలస్థాయి అండర్-14, అండర్-17 బాలబాలికల విభాగాల్లో, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ బాసునాయక్ తెలిపారు. 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు అండర్-14, 9,10వ తరగతి విద్యార్థులు అండర్-17కు అర్హులన్నారు. ఒక క్రీడకు పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని, ఈ అవకాశాన్ని మండలంలోని హైస్కూల్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

● రేషన్ డీలర్లకు వంగూరు తహసీల్దార్ ఆదేశం

వంగూరు: ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న సరుకులను వినియోగదారులకు సకాలంలో సక్రమంగా పంపిణీ చేయాలని వంగూరు తహసీల్దార్ సుశీల్‌కుమార్ డీలర్లను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నెలా సకాలంలో సరుకులకు డీడీలు కట్టాలని, ఎవరైనా సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవూఫ్, వీఆర్‌వోలు, ఆయా గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

భక్తుల ఆరాధ్యదైవం.. వంగూరు ఆంజనేయ స్వామి

వంగూరు: మండల కేంద్రంలో వెలసిన ఆంజనేయ స్వామి భక్తుల ఆరాధ్యదైవంగా వెలుగొందుతున్నాడు. గ్రామస్థులు ఇచ్చిన విరాళాలతో ఆలయాన్ని నిర్మించారు. ఇక్కడ ప్రతి సంవత్సరం హన్‌మాన్ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. ఏటా అధిక సంఖ్యలో హనుమత్ దీక్ష చేపట్టిన భక్తులు భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తారు.

అభయమిచ్చే ఆంజనేయస్వామి : ఆలయంలో కొలువైన ఆంజనేయస్వామి అభయప్రదాత అని పూజారి భక్తవత్సల్ పేర్కొన్నారు. ఆలయం అనతి కాలంలోనే ప్రసిద్ధి చెందిందని, అభివృద్ధికి దాతలు ముందుకు రావాని కోరారు.



వంగూరులోని హనుమాన్ ఆలయం

నాణ్యత పాటించకపోతే చర్యలు


మధ్యాహ్న భోజనంను పరిశీలిస్తున్న డీఈవో

కోడేరు: మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించక పోతే కఠిన చర్యలు తీసుకుంటాం అని డీఈవో జనార్ధన్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కోడేరు మోడల్ పాఠశాలలో ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు సమయ పాలన ప్రకారంగా విధులకు హజరై విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. సోమ, బుధ,శుక్ర వారాలల్లో మూడు సార్లు గుడ్లు ఇవ్వాలన్నారు. విద్యార్థులు ప్రతి రోజుకు బస్సులు సమయానికి రకాపోవడంతో విద్యార్థులు పాఠశాలకు రావడం లేదన్నారు. వెంటనే ఆయన స్పందిస్తు కొల్లాపూర్, వనపర్తి ఆర్టీసీ డీఎంల దగ్గర మాట్లాడారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుటాం అని వారు అన్నారు.

సీహెచ్‌సీలకు మహర్దశ

- వైద్య విధాన పరిషత్‌లో విలీనం
- మారుమూల గ్రామాల ప్రజలకు ప్రయోజనం
- జిల్లాలో నాలుగు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల స్థాయి పెంపు

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : కేవలం మాతా శిశు సంరక్షణకు మాత్రమే పరిమితమైన కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు మహర్దశ పట్టనుంది. రాష్ట్రవ్యాప్తంగా సీహెచ్‌సీలను వైద్య విధాన పరిషత్‌లో విలీనం చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. దీంతో మారుమూల గ్రామాలకు ఆధునిక వైద్యం అందుబాటులోకి రానుంది. వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయంతో జిల్లాలో 4 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల స్థాయి పెరగడంతో పాటు వేర్వేరు విభాగాల్లో డాక్టర్ల నియామకం కానున్నారు. రోగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన ల్యాబ్‌లు కూడా అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో జిల్లాలో సర్కారు వైద్యం రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. కొల్లాపూర్, అచ్చంపేట లాంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు వ్యయ ప్రయాసాలు తప్పనున్నాయి.

స్థాయి పెరగనున్న నాలుగు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు

జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో నాగర్‌కర్నూల్, కల్వకుర్తి ఆస్పత్రులు వైద్య విధాన పరిషత్‌లో భాగంగా కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుండగా వాటిలో 18 పీహెచ్‌సీలు 24 గంటల పాటు వైద్యసేవలందిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్యను పెంచేందుకు తీసుకుంటున్న చర్యల ఫలితంగా ప్రజల్లో సర్కారు వైద్యంపై క్రమంగా విశ్వాసం పెరుగుతోంది. ఆస్పత్రుల్లో కాన్పులు చేయించుకుంటున్న గర్భిణులకు నగదుతో పాటు కేసీఆర్ కిట్లు కూడా అందిస్తుండడం తెలిసిందే. జిల్లాలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నప్పటికీ సాధారణ ప్రసవాలు తప్ప అత్యవసరమైన పరిస్థితిలో శస్త్రచికిత్స నిర్వహించే సౌకర్యం లేదు. దీంతో సిజేరియన్ ఆపరేషన్లు చేయాల్సి వచ్చినప్పుడు నాగర్‌కర్నూల్, కల్వకుర్తి ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తుంది. లేకపోతే ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుంది. ఈ విషయాన్ని అధ్యయనం చేసిన ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను వైద్యవిధాన పరిషత్‌లో అంతర్భాగం చేయాలని నిర్ణయించింది. దీని కారణంగా అచ్చంపేట, కొల్లాపూర్, అమ్రాబాద్, లింగాలలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు వైద్యవిధాన పరిషత్ పరిధిలోకి రానున్నాయి.

మెరుగు పడనున్న సౌకర్యాలు

కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను వైద్యవిధాన పరిషత్ పరిధిలో చేరుస్తుండడంతో విస్తృతమైన ఆరోగ్య సేవలు అందనున్నాయి. కల్వకుర్తి, అమ్రాబాద్, లింగాల, అచ్చంపేట సీహెచ్‌సీల స్థాయి కూడా పెంచనున్నారు. కల్వకుర్తి సీహెచ్‌సీని 50 నుంచి 100 పడకలు, అమ్రాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 10 నుంచి 30 పడకలకు, లింగాల 30 పడకలు, కొల్లాపూర్ సీహెచ్‌సీని 50 పడకల ఆస్పత్రులుగా తీర్చిదిద్దనున్నారు. వీటిలో అత్యవసరమైన ఆరోగ్య సేవలను కూడా అందుబాటులోకి తెస్తారు. గైనకాలజిస్టు, చిన్నపిల్లల స్పెషలిస్టు, మత్తు డాక్టర్లతో పాటు వివిధ రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించడానికి ఆయా విభాగాల్లో నిష్ణాతులైన సిబ్బందిని నియమించనున్నారు. అధునాతనమైన ఆపరేషన్ థియేటర్లను కూడా ఏర్పాటు చేయనుండడంతో సాధారణ ప్రసవాలే కాక సిజేరియన్, ఇతర శస్త్రచికిత్సలు నిర్వహించే వెసలుబాటు కలుగనుంది. కొల్లాపూర్, అమ్రాబాద్, లింగాల, అచ్చంపేట ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఏర్పడుతుంది. చెంచులు, వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలు అధికంగా ఉన్న ఈ రెండు నియోజకవర్గాల్లో ప్రజలకు వైద్యపరంగా మేలు జరుగుతుందనే సంతోషం సర్వత్రా వ్యక్తమవుతోంది.

ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం



కె.సుధాకర్‌లాల్, జిల్లా వైద్యాధికారి : కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో చేర్చేందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నాం. వైద్య విధాన పరిషత్ పరిధిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను అంతర్భాగం చేయడం వల్ల ఆధునిక వైద్యం ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. తగినంత మంది వైద్య సిబ్బందిని కూడా నియమించడం వల్ల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి. అత్యవసర శస్త్ర చికిత్సలు నిర్వహించే అవకాశం ఏర్పడుతుంది.

పంటలను పరిశీలించిన కేవీకే పాలెం శాస్త్రవేత్తలు


పంటలను పరిశీలిస్తున్న పాలెం శాస్త్రవేత్తలు

ఉప్పునుంతల: మండల కేంద్రమైన ఉప్పునుంతల పరిసర ప్రాంతాలలోని రైతులు సాగుచేసిన పత్తి, వరి, మొక్క జొన్న పంటలను కృషి విజ్ఞాన కేంద్రం పాలెం శాస్త్రవేత్తలు స్పందన బట్, డాక్టర్ శిరీష, మోన్‌సాంటో అధికారి కిషన్ గౌడ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పత్తి, వరి, మొక్కజొన్న పంటలలో రసం పీల్చే పురుగుల నివారణ కోసం వేప గింజల కషాయంలో లీటరుకు 2 ఎంఎల్‌ల ప్రొఫినోపాస్ మందును కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా కందిలే వేరు పురుగు నివారణ కోసం క్లోరిఫెరిపాస్‌ను 2.5ఎంఎల్ మొదళ్ళ వద్ద పోసుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులు వచ్చినప్పుడు 19-19-19 లేదా మల్టీ కే 5 గ్రాముల నీటిలో కలుపుకొని పంటలపై పిచికారి చేసుకోవాలని వారు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని పెనిమిళ్ళ గ్రామంలో కేవీకే పాలెం ఆధ్వర్యంలో మారం నిరంజన్ రెడ్డి సాగు చేసిన కంది విత్తనోత్పత్తి క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏట రమేష్, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

భూవివరాలు చూసి పంపండి


తహసీల్దార్‌తో సమావేశమైన యూబీఐ బ్యాంక్ మేనేజర్

తిమ్మాజిపేట : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న భూముల వివరాలను కాస్త చూసి పంపించాలని తిమ్మాజిపేట యూనియన్ బ్యాంక్ అధికారులు తహసీల్దార్ సుదర్శన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బ్యాంకు మేనేజర్ రవికుమార్, ఫీల్డ్ ఆఫీసర్ రాణా ప్రతాప్‌లు సోమవారం సాయంత్రం తహసీల్దార్‌తో సమావేశమయ్యారు. మండలంలోని పుల్లగిరి, గుమ్మకొండ, కోడుపర్తి గ్రామాలకు చెందిన రైతుల భామూలు ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్నప్పటికి పంట రుణాలు, నాలుగవ విడత రుణ మాఫీ కోసం రైతులు తేస్తున్న ఆర్వోఆర్, పహణీలలో పోయిన భూములు నమోదు కాకుండా చూడాలని వారు కోరారు. జిల్లా అధికారుల నుండి తమకు ఆదేశాలు వస్తేగానే పరిశీలించలేమని ఆయన వారికి చెప్పారు.

నేటి నుంచి ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

నాగర్‌కర్నూల్ టౌన్: నాగర్‌కర్నూల్ మండలంలో 2017-18 ఆర్థిక సంవత్సరం ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతి, యువకులు ఆగస్టు 22 నుండి ప్రారంభమైయ్యో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని నాగర్‌కర్నూల్ ఎంపీడీఓ పండరీనాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22న ఏపీజీవీబీ నాగర్‌కర్నూల్, 23న ఆంధ్రబ్యాంక్ నాగర్‌కర్నూల్, ఏపీజీవీబీ తాడూర్, 28న పాత ఎస్‌బీహెచ్ నాగర్‌కర్నూల్, 29న ఎస్‌బీఐ నాగర్‌కర్నూల్, 30న ఏపీజీవీబీ తూడికుర్తి బ్యాంక్ పరిధిల్లో గల లబ్దిదారులు నాగర్‌కర్నూల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు వారి ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని సూచించారు.

ప్రభుత్వమే నిర్వహించాలి



డీప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

తెలకపల్లి: తెలంగాణవిమోచనా దినోత్సవాని సెప్టెంబర్ 17న ప్రభుత్వమే నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డీప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటయ్య, పర్వతాచారి, లక్ష్మణ్, బక్కయ్య, శివ, రవిందర్, బి.శ్రీను, హనుమాన్, శ్రీకాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆడ పిల్లలను సంరక్షిద్దాం

- బేటీ బచావో - బేటీ పడావో రాష్ట్ర చైర్‌పర్సన్ విజయలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

కొత్తకోట: దేశంలో పుట్టిన ఆడ పిల్లలందరిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని బేటీ బచావో - బేటీ పడావో రాష్ట్ర చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. కొత్తకోటకు ఆకస్మికంగా వచ్చి సోమవారం బీజేపీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి గృహంలో జాతీయ దళిత మోర్చ నాయకులురాలు రజీని రెడ్డి, కార్యవర్గ సభ్యుడు రాజవర్ధన్ రెడ్డితో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వాల హయాంలో అమ్మాయి కుటుంబానికి భారంగా ఉంటుందని కొందరు అమ్ముకుంటే, మరికొందరు భ్రూణహత్యలు చేసేవారన్నారు. అలాంటి పరిస్థితి ఇక ఉండోద్దని ప్రధాని నరెంద్రమోదీ గర్భిణుల కోసం ప్రత్యేకంగా సుకన్య సంవృద్ధి యోజన పథకం ప్రవేశ పెట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాట వరుసకైనా కేంద్రం నిధులు ఇస్తుందని చెప్పకుండానే కేసీఆర్ కిట్ పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లకు రూ. 43 వేల కోట్లు మంజూరు చేయగా ఎక్కడ కూ డా ప్రధాని పేరు చెప్పకుండా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశా రు. అంగనX వాడీ పిల్లలకు, కిషోర బాలికలకు ఇచ్చే పౌష్టికాహారం నేడు టీఆర్ఎస్ ప్రభుత్వంలో కనబడకపోవడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 105 పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన భాద్యత కార్యకర్తలపై ఉందని వివరించారు. వనపర్తి జిల్లా కన్వీనర్ పబ్బ నరేందర్‌గౌడు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగభూషణ్ గౌడు, బుడ్డన్న, కొత్తకోట, మదనాపురం మండలాల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మాధవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాసరి సురేష్, వనపర్తి శ్రీనువాస్ రెడ్డి, శ్రీనువాసాచారి, ప్రవీణ్ కుమార్, మన్నెం యాదవ్, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

వసతి గృహం పరిశీలన



విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారి

ఊర్కొండ: మండలంలోని ఊర్కొండపేట గ్రామంలోని బీసీ వసతి గృహాన్ని సోమవారం జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీరాములు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వసతి గృహంలో మౌళిక వసతులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవని, రాత్రి వేళల్లో మరుగుదొడ్డికి వెళ్లాల్సి వస్తే.. తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అధికారి శ్రీరాములుకు తెలిపారు. వసతి గృహానికి ప్రహరి లేదని, రాత్రి వేళ ల్లో భయం భయంగా ఉంటుందని విద్యార్థులు అధికారి దృష్టికి తీసుకెళ్లారు. అధికారి తనిఖీ సమయంలో వార్డెన్ కృష్ణమాచారి లేకపోవడం పట్ల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. అధికారి వెంట వీఆర్ఓ మురళీ, వసతి గృహ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గిన్నీస్ బుక్ రికార్డు కోసం సైకిల్ యాత్ర

వనపర్తిఅర్బన్: హైదరాబాద్‌కు చెందిన సందీప్ గిన్నీస్ బుక్ రికార్డు కోసం సైకిల్ యాత్ర చేపట్టారు. అందులో భాగంగా సోమవారం సాయంత్రం వనపర్తికి చేరుకున్నారు. గతంలో 15000 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టిన గిన్నీస్ బుక్ రికార్డును బద్దలుకొట్టేందుకు తాను సైకిల్ యాత్ర చేపటినట్లు తెలిపారు. ఇప్పటికే 13వేల 400 కిలోమీటర్లు పూర్తి చేశానని తొందరలోనే దాన్ని అధిగమిస్తానని అన్నారు. 29 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలు చుట్టి వచ్చానని ఇంకా రెండు రాష్ట్రాల్లో రికార్డును అధిగమిస్తానని తెలిపారు. సందీప్‌ను వికాస తరంగణి బృందం వారు వెంకటేశ్వర దేవాలయంలో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో కురుమూర్తి, శిల్పారెడ్డి, వంశీధర్‌రెడ్డి, ప్రమీళమ్మ, ఎంపీడీవో సుజాత ఉన్నారు.

మన నీళ్లకోసం మరో ఉద్యమం

- ఉమ్మడి జిల్లా ప్రజలు ఒకే గొంతుగా వినిపిద్దాం : రాఘవాచారి
- కేసీఆర్ కబంధహస్తాల నుంచి తెలంగాణను కాపాడుకుందాం : ఎమ్మెల్యే చిన్నారెడ్డి
- రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి

వనపర్తిటౌన్: మన నీళ్ల కోసం నిర్వాసితుల కోసం ఉమ్మడి జిల్లాలో మరో ఉద్యమాన్ని చేద్దామని, అన్ని జిల్లాల ప్రజలు ఒకే గొంతుకగా వినిపించి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే చిన్నారెడ్డి, పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లాల కన్వీనర్ రాఘవాచారి, సీపీఎం జిల్లాకార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనX లో సోమవారం ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చిన్నారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహబూబ్‌నగర్‌కు ఎంపీగా పనిచేసి ఆర్‌డీఎస్, జూరాలకు జరుగుతున్న అన్యాయాన్ని గగ్గోలు పెట్టి ముఖ్యమంత్రి అయ్యాక మర్చిపోయారని విమర్శించారు. కృష్ణా నుంచి 3 వందల టీఎంసీల నీరు, గోదాముల నుంచి 7 వందల టీఎంసీల నీరే దిక్కు కాని కోటి ఎకరాలకు ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు. నీటి పారుదల ఎక్కువగా ఉన్న పాలమూరు ఏవిధంగా ఇస్తారని ప్రశ్నించారు. నీటిపారుదల ఎక్కువగా ఉన్న పాలమూరుకే నీటి కేటాయింపు తగ్గించి మోసం చేస్తున్నారని తెలంగాణ వచ్చి మూడేళ్లు అయినా న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే వెయ్యి కోట్ల కేటాయించి ఉంటే ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులు పూర్తై సాగునీరందేదన్నారు. శ్రీశైలం ముంపు నిర్వాసితులకు 98 జీవో ప్రకారంగా ఉద్యోగాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఇదే విషయాన్ని అసెంబ్లీ లో మాట్లాడమన్నారు. పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు విభాగాలుగా విభజించాలని కోరారు. నిర్వాసితుల కోసం భూమికి భూమి, ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఉమ్మడి జిల్లా భవిష్యత్తు కోసం అవినీతి అక్రమాలకు తావులేకుండా నిర్వాసితులందరికి న్యాయం జరిగేందుకు పోరాడుదామని అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మా ట్లాడుతూ భూసేకరణ చట్టం 2013నే అమలు పర్చాలని అన్నారు. గజ్వేల్‌లో భూ నిర్వాసితులకు ఒక రేటు ఇక్కడ ఒకరేటు ఇచ్చి వ్యత్యాసాలు చూపిస్తున్నారని మండి పడ్డారు. సీపీఐ కార్యదర్శి డీ. చంద్రయ్య, టీడీపీ జిల్లా కన్వీనర్ రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్‌బి. కృష్ణ, జేఏసీ కన్వీనర్ వేణుగోపాల్, మురళీధర్‌గుప్తా, ఎమ్మార్పీఎస్ నాయకులు కోళ్ల వెంకటేష్, జడ్పీటీసీ వెంకటయ్య, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు.

సాగునీటి సాధన కోసం 28న ధర్నా

- మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి

కల్వకుర్తిఅర్బన్: సాగునీటి సాధన కోసం కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించ నున్నట్లు జేఏసీ నేత, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం జేఏసీ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. అనంతరం ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కిష్టారెడ్డి మాట్లాడుతూ.. హక్కుగా రావాల్సిన సాగునీటి సాధన కోసం ఐఖ్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ నెల 19 నుంచి 27వరకు కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి 28న ఆర్డీఓ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం వినతి పత్రం అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నల్గొండ జిల్లాకు సాగు నీరు తరలించేందుకు ఇతర మార్గాలు ఉన్నప్పటికీ నార్లపూర్ రిజర్వాయర్ నుంచి నీరు తరలించేందుకు ఎందుకు ఆలోచిస్తుందని ప్రశ్నించారు. కరువు కాటకాలతో తల్లడిల్లుతున్న పూర్వపు పాలమూరు జిల్లాకు హక్కుగా రావాల్సిన నీటిని ప్రభుత్వం అందించాలని ఆయన కోరారు. ఆగస్టు 28న ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో జేఏసీ నేతలు బాలస్వామిగౌడ్, వెంకట్ గౌడ్, ఆంజనేయులు, వెంకటయ్య, జంగయ్యగౌడ్, విష్ణు, బ్రహ్మం, పలువురు నాయకులు ఉన్నారు.

మండల సమావేశంలో నాయకుల వాగ్వాదం

- ట్రాన్స్‌కో ఏఈపై సభ్యుల ఆగ్రహం
- ఏమి చెప్పలేక పొయిన ఎంపీపీ



సభలో మాట్లాడుతున్న ఎంపీపీ గుంత మౌనిక

కొత్తకోట: మండల ప్రజా పరిషత్ సర్వసభ సమావేశంలో నూతన సంప్రాదాయం నెలకొనడంతో సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. సోమవారం ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రొఫెసర్ జయశంకర్ సమావేశ మందిరంలో ఎంపీపీ గుంత మౌనిక అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించగా జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ పీజే. బాబు, మదనాపురం మార్కెట్ చైర్మన్ రాజేశ్వరమ్మ, సీడీసీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. మండల పరిషత్ చరిత్రలో ఏన్నాడు లేని విధంగా అధికార పార్టీ సభ్యుడు ప్రశ్నిస్తే అదే పార్టీకి చెందిన మరో సభ్యుడు ఎదురు ప్రశ్నించడంతో వాగ్వివాదం నెలకొంది. విద్యుతX స్తంబాలు, తీగలు, ఇతర సామగ్రి అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నావని నాటెల్లి సర్పంచు ఎద్దుల నాగేష్, బీసుపల్లి నాయుడు ఏఈ రామకృష్ణను ప్రశ్నించారు. అదే సందర్భంలో అజ్జకోలు సర్పంచు విజయేందర్‌రెడ్డి ప్రతి సమావేశంలో సమాధానం చెప్పి తప్పించుకోవడం తప్ప సమస్యలను పరిష్కరించడం లేదంటు నిలదీశారు. దీంతో సింగల్ విండో చైర్మన్ సురేంద్రనాధ్ రెడ్డి సర్పంచులు గ్రామాల్లో అక్రమ విద్యుత్ కనెక్షన్స్ తొలగించాలని ఎదురు ప్రశ్నించారు. దీంతో సర్పంచులకు విండో చైర్మన్‌ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం అజ్జకోలు ఎంపీటీసీ కృష్ణయ్య యాదవ్ ఆసుపత్రుల్లో పాము కాటు మందులు లేక పొవడంతో నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అన్నదమ్ములు మృతి చెందారని మాట్లాడుతుండగానే రామకృష్ణపూర్ సింగల్ విండో చైర్మన్ గిన్నె శ్రీనివాస్‌రెడ్డి అడ్డుతగిలారు. కృష్ణయ్యకు మద్దతుగా ఎంపీటీసీలు తిరుపతయ్య, బాబురెడ్డి, సుదర్శన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో వాగ్వాదం చేశారు. మాటల యుద్ధం ఎక్కువ కావడంతో కొత్తకోట సర్పంచు చెన్న కేశవరెడ్డి అందరిని శాంతింపజేశారు. శంకరసముద్ర ఎడమ కాలువకు సాగు నీరు అందించాలని వైస్ ఎంపీపీ బాలరాజు సభ దృష్టికి తేగా సర్పంచు చెన్నకేశవరెడ్డి కలెక్టర్, తహసీల్దార్లకు ఫిర్యాదులు చేస్తే నీళ్లు వస్తాయా అనడంతో కొంత సేపు మాటల యుద్దం సాగింది. సమావేశానికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకొనుటకు కలెక్టర్‌కు నివేధిక పంపాలని తీర్మానం చేశారు. హాజరైన సభ్యులు, అధికారులు మాత్రం అధిపత్య పోరు కోసం నాయకుల వాగ్వాదం చేసుకుంటున్నారని గుసగుసలు వినిపించాయి. సమావేశంలో ఎంపీడీవో సుదర్శన్, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మికాంత్, ఎంపీటీసీలు జయంతి, సంజీవులు, మన్నెమ్మ, సుజాత, కొండమ్మ, సత్యమ్మ, కో ఆప్షన్ సభ్యుడు గని, సర్పంచులు రాజేశ్వరమ్మ, సుమిత్ర, సునిత, పుష్పలత, మాసన్న, చంద్రకళ, శాంతన్న తదితరులు ఉన్నారు.

ఆటా అవార్డుకు ఎంపికైన శివ

కల్వకుర్తిఅర్బన్: కల్వకుర్తి పట్టణంలోని స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షులు శివకుమార్ ఆటా ఇండియా జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ఆటా జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్‌రావు నుంచి ఎంపికైనట్లు ఆహ్వానం అందింది. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందున్న శివకుమార్ అక్టోబర్ 8న భద్రచాలంలో జరిగే కార్యక్రమంలో అవార్డును తీసుకోనున్నారు. అవార్డు దక్కడం పట్ల సంఘం సభ్యులు శివను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధి ఏపీఓపై ఫిర్యాదు

ఇటిక్యాలరూరల్ : మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీఓ రామమహేశ్వర్‌రెడ్డికి ఉపాధి ఏపిఓ కరుణశ్రీ పై ధర్మవరం గ్రామానికి చెందిన రైతు నారాయణరెడ్డి ఫిర్యాదు చేశారు. తమ పొలంలో రెండు నెలల క్రితం టేకు మొక్కలు నాటిన వేతనాల కోసం ఏపీఓను సంప్రదించగా ఆమె నిర్లక్ష్య సమాధానం ఇచ్చిందని పైగా కలెక్టర్‌కు కూడా చెప్పుకోవంటూ హెచ్చరించిందని రైతులకు నిర్లక్ష్య సమాధానం ఇస్తున్న ఏపీఓపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఎంపీడీఓ వివరణ కోరగా ఏపీఓతో మాట్లాడి బిల్లులు వచ్చే విధంగా చూస్తామని తెలిపారు.

మట్టి వినాయక ప్రతిమలనే ప్రతిష్ఠించాలి

● విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గంజి మురళి

కల్వకుర్తి అర్బన్: పట్టణంలో వినాయక నవరాత్రుల సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు మట్టి వినాయక ప్రతిమనే ప్రతిష్ఠించాలని వీహెచ్X పీ కల్వకుర్తి శాఖ అధ్యక్షుడు మురళీ ప్రకటనలో కోరారు. మట్టి విగ్రహాలు వాతావరణ సమతుల్యతకు దోహదపడుతాయని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రతిఒక్కరు శ్రద్ధ వహించాలని కోరారు.

సినిమా గైడ్

పార్థసారథి-	నేను రాజు నేనే మంత్రి
అశోక	- లై
నేషనల్	-జయ జానకి నాయక

ప్రజావాణి ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం

● ఆర్డీఓ రాజేష్‌కుమార్

కల్వకుర్తి అర్బన్: ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆర్డీఓ రాజేష్‌కుమార్ ఆదేశించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆర్డీఓ రాజేష్‌కుమార్, తహసీల్దార్ మంజుల, ఎస్‌ఐ జలంధర్‌రెడ్డి, ఎంపీడీఓ విశ్వనాథంలు హాజరయ్యారు. రెండే దరఖాస్తులు వచ్చాయని. ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో సూచించారు.



ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

స్పందన కరువు

చారకొండ: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదని తహసీల్దార్ నర్సయ్య తెలిపారు. మండల ప్రజలు నేరుగావచ్చి తమ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే తక్షణమే వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ పోచయ్య, ఏఓ చిన్నహుసేన్, శిర్సనగండ్ల(గుట్ట) దేవస్థాన ఈఓ నిరంజన్, పీఆర్‌ఏఈ మౌనిక, ఏపీఎం నర్సయ్యగౌడ్, జేఎల్ఎం విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

● నగర పంచాయతీ చైర్మన్ రాచోటి శ్రీశైలం



మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న చైర్మన్ శ్రీశైలం

కల్వకుర్తి అర్బన్: మొక్కల పెంపకంపైనే పర్యావరణ పరిరక్షణ ఆధారపడి ఉందని నగర పంచాయతీ చైర్మన్ రాచోటి శ్రీశైలం పేర్కొన్నారు. సోమవారం పట్టణం లోని 5వ వార్డులో కౌన్సిలర్ సౌజన్య జనార్దన్‌రెడ్డి, తహసీల్దార్ మంజుల, ఎస్‌ఐ జలంధర్‌రెడ్డిలతో కలిసి శ్రీశైలం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఇందులో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలు పెద్దవయ్యే వరకు కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, నాయకులు వీరెడ్డి, మధు పాల్గొన్నారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

కల్వకుర్తి అర్బన్: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం వాసవీ, లయన్స్‌క్లబ్, ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు కల్వకుర్తి వాసవీక్లబ్ అధ్యక్షుడు కలిమిచర్ల గోపాల్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా హాజరై రక్తదానం చేయాలని కోరారు. వాసవీక్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జూలూరి రమేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేస్తామన్నారు.

తిమ్మరాశిపల్లిలో మెగా వైద్య శిబిరం

కల్వకుర్తి అర్బన్: మండలంలోని తిమ్మరాశిపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత మెగావైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు క్యాంప్ చైర్మన్ జనార్దన్X రెడ్డి, లయన్స్‌క్లబ్ పీఆర్ఓ పాషాలు తెలిపారు. శిబిరంలో అన్నిరకాల రోగాలకు పరీక్షలు చేస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎమ్మెల్సీని విమర్శించడం తగదు

● వెల్దండ టీఆర్ఎస్ నాయకులు

వెల్దండ : నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని విమర్శించే స్థాయి మాడ్గుల ఎంపీపీ జైపాల్ నాయక్‌కు లేదని టీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కసిరెడ్డి సుమారు రూ.30 కోట్ల వరకు మంజూరు చేయించారని, కేఎల్ఐ ద్వారా సాగునీరు తెచ్చేందుకు అంకితభావంతో పని చేస్తున్నారని, ఆయనపై నిందలు వేయడం మానుకోకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు జయప్రకాష్, నాయకులు భూపతిరెడ్డి, సంజీవ్‌కుమార్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బండోనిపల్లిని పంచాయతీగా మార్చాలి

వెల్దండ: మండలంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బండోనిపల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా మార్చాలని కోరతూ సోమవారం గ్రామానికి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం ఇచ్చారు. గ్రామంలో 1600 జనాభా ఉందని, గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు జయప్రకాశ్ , ఉపసర్పంచ్ అంజయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు

ఊర్కొండ: డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ ఒకరికి జైలుశిక్ష, నలుగురికి రూ.2500ల జరిమానాను న్యాయమూర్తి విధించారని ఎస్‌ఐ బాలకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని కల్వకుర్తి, జడ్చర్ల ప్రధాన రహదారిపై వారం రోజుల నుంచి నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మద్యం తాగి పట్టుబడిన మార్చాలకు చెందిన వేణును కోర్టులో హాజరుపర్చగా.. జడ్జి రెండ్రోజుల జైలుశిక్ష, నలుగురికి రూ.2500ల చొప్పున జరిమానా విధించారని ఎస్‌ఐ తెలిపారు. మద్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

గణేష్ ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

● పీస్ కమిటీలకు పోలీస్‌శాఖ సూచన

వంగూరు: గణేష్ ఉత్సవాల నిర్వహణకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్‌ఐ వీరబాబు సూచించారు. సోమవారం వంగూరులోని మండల పరిషత్‌కార్యలయ సమావేశ భవనంలో శాంతికమిటీతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ సుశీల్‌కుమార్, ఎంపీడీవో జయసుధ, సర్పంచ్‌లు, రాజకీయ పార్టీల నాయకులు, హాజరయ్యారు. ఎస్‌ఐ మాట్లాడుతూ ఈనెల 25 నుంచి ప్రారంభమయ్యే గణేష్ ఉత్సవాలను ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా జరుపుకోవాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మైక్‌లను వాడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వి.గణేష్‌రావు, బాలస్వామిగౌడ్, నారాయణరావు, జైపాల్ పాల్గొన్నారు.



పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న వంగూరు ఎస్‌ఐ వీరబాబు

ప్రజాప్రతినిధులు సహకరించాలి

చారకొండ: మండలంలో వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎస్‌ఐ పోచయ్య కోరారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులకు, యువకులకు అవగాహన నిర్వహించారు. వినాయక ఉత్సవ వేడుకల్లో డీజేలు ఉపయోగించరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కాలుష్య నియంత్రణ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ బద్రినాథ్, సర్పంచ్ రాంకొండ, ఉపసర్పంచ్ జగపతి, నాయకుడు గజ్జెయాదయ్య పాల్గొన్నారు.

బలవంతపు వసూళ్లు వద్దు

ఊర్కొండ: వినాయక చవితి ఉత్సవాలకు బలవంతపు వసూళ్లు చేస్తే చర్యలు తప్పవని ఊర్కొండ తహసీల్దార్ రాంరెడ్డి, ఎస్‌ఐ బాలకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఉత్సవకమిటీ సభ్యులకు ఉత్సవాల నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, సౌండ్ బాక్సులకు అనుమతులు లేవని నిర్వాహకులకు తెలిపారు.

పండుగను ఐక్యతతో జరుపుకోవాలి

కల్వకుర్తి అర్బన్: పండుగలను ఐకమత్యంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కల్వకుర్తి తహసీల్దార్ మంజుల, ఎస్‌ఐ జలంధర్‌రెడ్డిలు కోరారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో వినాయకచవితి, బక్రీద్ పండుగలను పురస్కరించుకొని సోమవారం శాంతి కమిటీతో సమావేశం నిర్వహించారు. హిందూ ముస్లింలు సోదర భావంతో మెలగాలని, పండుగలను కలిసిమెలసి నిర్వహించుకోవాలని ఎస్‌ఐ సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగితే సహించబోమని హెచ్చరించారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు

● ఏఓ మంజుల

వెల్దండ: ఖరీఫ్‌లో వర్షాధారంగా సాగు చేస్తున్న కంది, పత్తిలకు సస్యరక్షణ చర్యలు చేపడితే రైతులు అధిక దిగుబడులు పొందవచ్చునని వ్యవసాయాధికారి మంజుల అన్నారు. సోమవారం మండలంలోని భైరాపూర్‌లో గ్రామవిత్తన పథకాన్ని ప్రారంభించి రైతులకు పలు సూచనలు చేశారు. విత్తనోత్పత్తి ద్వారా విత్తనాల కొరతను నివారించవచ్చన్నారు. కంది పంటకు ఆశించే వేరుపురుగు నివారణకు క్లోరీఫైరీఫాస్ ఎకరాకు లీటరు నీటిలో కలిపి నేలతడిచే విధంగా పిచికారి చేయాలని, అలాగే పోరేట్ గుళికలు ఎకరానికి 6 కిలోలు చల్లాలని తెలిపారు. పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ ఎకరాకు అరలీటరును లీటరు వేప నూనెతో కలిపి పిచికారి చేస్తే ఫలితం ఉంటుందన్నారు. పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటే ఇమిడాక్లోప్రిడ్ ఎకరాకు 2 వందల మిల్లీ లీటర్ల నీటిలో కలిపి చల్లాలని సూచించారు.



భైరాపూర్‌లో గ్రామ విత్తన పథకాన్ని ప్రారంభిస్తున్న వ్యవసాయాధికారి మంజుల

కరాటే పోటీల్లో కొట్ర బాలుడి ప్రతిభ



అభిలాష్‌గౌడ్

వెల్దండ: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో రెండ్రోజుల క్రితం సీఎల్ఆర్ ఆల్‌స్టైల్ మార్షల్ ఆర్ట్స్ కుంగ్‌ఫూ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన తిర్మన్‌దాసు అభిలాష్‌గౌడ్ చక్కటి ప్రతిభ కనబరచాడు. ఈ మేరకు మంత్రి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా గోల్డ్‌మెడల్, ప్రశంసాపత్రాన్ని అందుకున్నాడు. ఇతను గతంలో రాష్ట్రస్థాయి పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించాడు. ప్రస్తుతం కల్వకుర్తి పట్టణంలోని వీబీస్ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న అభిలాష్‌ను సోమవారం మండల అధికారులు, నాయకులు అభినందించారు.

స్వేరోస్ గ్రామ కమిటీ ఎన్నిక

ఊర్కొండ: మండలంలోని జగబోయిన్‌పల్లి గ్రామంలో స్వేరోస్ గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎగ్జిక్యూటివ్ మెంబర్ లక్ష్మయ్య తెలిపారు. అధ్యక్షుడిగా ఏ.రవి, గౌరవాధ్యక్షుడిగా కృష్ణయ్యను, కార్యదర్శిగా రాజులు, వైస్ ప్రెసిడెంట్ రమేష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ నాయకులు జంగయ్య హాజరయ్యారు.

ఆశ్రమ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

కల్వకుర్తి అర్బన్: పట్టణంలోని గిరిజన ఆశ్ర మ పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎస్‌యూ నాయకుడు వినయ్‌నాయక్ ఆర్డీఓ కార్యాలయ అధికారి రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం ఎస్టీ సంక్షేమ వసతి గృహాలపై, ఆశ్రమ పాఠశాలలపై సవితితల్లి ప్రేమ చూపుతోందన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో తాగునీటి సమస్య, మరుగుదొడ్లు, మూత్రశాలల సమస్యను పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు శరత్, తులసీ రాం, నాయక్, తిరుపతినాయక్, శ్రీశైలం, హరి, రాజ్‌కుమార్, కిరణ్ ఉన్నారు.

వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని వీరన్నగట్టుపై వెలసిన వీరభద్ర స్వామి ఆలయంలో శ్రావణ ఆఖరి సోమవారం సందర్భంగా అమావాస్యను పురష్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆలయానికి చేరుకొని అభిషేకాలు నిర్వహించారు.

సినిమా గైడ్



శ్రీసత్యలక్ష్మి: ఫిదా

శ్రీసాయిరాం: జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

శ్రీ లక్ష్మీప్రసన్న గ్యాస్ ఏజెన్సీ
భారత్ గ్యాస్ అచ్చంపేట.
ఫోన్ : 9441783722

18వ తేదిన బుక్ చేసుకున్న వారికి 19న సిలిండర్లు పంపిణీ చేస్తారు.

నరకం చూపుతున్న రోడ్డు

●సీసీకి నోచుకోని కంకర రోడ్డు **● ఇబ్బందుల్లో వాహనదారులు**



కంకర తేలిన సాయినగర్ అంతర్గత రోడ్డు

అచ్చంపేట అర్బన్: రహదారులు బాగుంటేనే పట్టణం కాలనీలు అభివృద్ధి చెందుతాయని పాలకులు, అధికారులు చెప్పుతున్నారేతప్ప స్థానికంగా దానికి విరుద్దంగా దర్శనం ఇస్తున్నా యి. పట్టణంలోని సాయినగర్ కాలనీకి చెందిన అంతర్గత రహదారి సీసీకి నోచుకోలేక రోడ్డు కంకరతేలి నడవలేక ఇబ్బంది పడుతున్నామని అదే విధంగా వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగి కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా చిన్న వర్షం వచ్చిందంటే గుంతలలో నీరు చేరి పాదచారులు కింద పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని, గుంతలో నీరు చేరడంతో దోమలకు నిలయంగా మారి రోగాల భారిన పడుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ మార్గంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉండడంతో సాయి నగర్ కాలనీకి చెందిన చిన్న పిల్లలు స్కూల్‌కు వెళ్ళాలంటే భయంతో జంకుతున్నారని, బురదమయంగా ఉండడంతో ఇబ్బందులు పడుతు వెళ్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.అధికారులు, పాలకులు స్పందించి కంకర రోడ్డుకు సీసీగా మార్చాలని పలువురు కోరుతున్నారు.



దారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభం

●సీసీ ఏర్పాటు చేయాలి : చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీవాసి



కాలనీలో బురదమయంగా మారిన రోడ్డు వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ప్రతి నిత్యం వివిధ అవసరాల నిమిత్తం వెళ్ళాల్సి వచ్చినప్పుడు దుర్గందంతో పాటు పాదచారులకు చాలా ఇబ్బందిగా మారింది. వర్షం పడితే రోడ్డు కూడా కనిపించక కింద పడి గాయాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. వెంటనే సీసీ ఏర్పాటు చేయాలి

●నాయకుల కాలనీకేనా సీసీ రోడ్లు : తిర్పతయ్య, సాయినగర్



కాలనీకి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని నాయకులను ఎన్నుకుంటే వారి కాలనీలోనే సీసీలు, అభివృద్ధి కా ర్యక్రమాలు చేసుకున్నారు కాని మా గురించి పట్టించుకోవడం లేదు. ఇంత ఇబ్బందుల మద్య రోడ్డు ప్ర యాణం సాగుతుంటే దానిని పరిష్కరించి సీసీ వేయాలని ఎవరు పట్టించుకోవడం లేదు. రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంబం ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. తెలియని వారు వస్తే విద్యుత్‌స్తంభానికి తగిలి ప్రమాదం చోటు చేసుకునే అవకాశం ఉంది. కావున సాధ్యమైనంత త్వరలో రోడ్డు నిర్మించి సమస్య పరిష్కరించాలి.

ప్రజా వాణికి హాజరు కాని అధికారులకు

మెమోలు జారీ చేస్తాం

●ఆర్డీఓ అమరేందర్

అచ్చంపేట అర్బన్: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరు కాని అధికారులకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మెమోలు జారీ చేయనున్నట్లు ఆర్డీఓ అమరేందర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చి సంతకాలు చేసి మద్యలో వెళ్ళిపోయిన అధికారులు వ్రాత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని ఆయన సూచించారు. కింది స్థాయి సిబ్బందికి ప్రజావాణిలో అనుమతి లేదని, దీనిని పునరావృతం చేయరాదన్నారు. ప్రతి సోమవారం అధికారులు ప్రజావాణికి హాజరు కాని పక్షంలో ఆర్డీఓను గాని, జిల్లా కలెక్టర్‌ను గాని సంప్రదించి సమాధానం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఒకే ఒక్క ధరఖాస్తు రావడంతో ఐనోల్ గ్రామానికిచెందిన భూ సమస్యలపై పరిష్కరించాలని ధరఖాస్తు వచ్చినట్లు ఆర్డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పాండునాయక్, సీడీపీఓ దమయంతి, సూపర్‌వైజర్ భాగయ్య, ఎక్సైజ్ ఎస్సై నిజాముద్దిన్, ఏఓ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ

ప్రజా వాణికి ఒకే ఒక ధరఖాస్తు


బల్మూర్: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తుందని తహసీల్దార్ అంజిరెడ్డి అన్నారు. ఆయన సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రజావాణిలో ఒకే ఒక్క ధరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. సత్వరమే దానిని పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ వెంకటేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న, ఎక్సైజ్ వాఖ చంద్రమౌళి, ఏపీఎం చిట్టెమ్మ, ఆయా గ్రామాల వీఆర్‌ఓలు వెంకటప్ప, చిన్నయ్య, బాల్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులే శ్రేయస్కరం

●అర్చకుడు వీరయ్య శాస్త్రి

పదర: వినాయక చవితి సందర్భంగా మండపాలలో వినాయకుడిని ప్రతిష్టించే భక్తులు మట్టితో చేసిన విగ్రహాలే శ్రేయస్కరమని మద్దిమడుగు ఆంజనేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రీ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పాలి వినైల్ క్లోరైడ్‌తో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్టించడం వలన పర్యావరణం పాడవుతుందని తెలిపారు.

9 రోజుల పండగ ఘనంగా నిర్వహించి చివరికి నది, చెరువు, పెద్ద కాలువలలో వేయడంవలన నీటి కాలుష్యం జరుగుతుందని అభిప్రాయ పడ్డారు. అదే విధంగా కొంత మంది యువత ఈ పండగలో స్వామిస్టేజీ అవహేళన చేసే విధంగా కా



ర్యక్రమాలు నిర్వహిస్తున్నారని, సంస్కృతికి అద్దం పట్టే భక్తి భజన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఉప్పునుంతల: వినయక చవితి ఉత్స వాలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై మోహన్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రమైన ఉప్పునుంతలలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో చవిత ఉత్సవాల నిర్వా హకులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మండలం, గ్రామీణ ప్రాంతాలలో వినాయక ఉత్సవాలలో మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు తప్పకుండా అనుమతులు తీసుకోవాలని, అదేవిధంగా చందాలు బలవంతంగా వసూళ్ళకు పాల్పడవద్దని హెచ్చరించారు. మండపాల వద్ద డీజేలు అనుమతులు లేవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ట అనంతరెడ్డి, సర్పంచ్‌లు, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



ఉత్సవ కమిటీలతో మాట్లాడుతున్న ఎస్సై

ఇంటర్వ్యూ

పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

●సర్పంచ్ శ్రీమతమ్మ

అచ్చంపేట అర్బన్:



పుల్జాల గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పుల్జాల గ్రామ సర్పంచ్ సర్పంచ్ శ్రీమతమ్మగోపాల్ రెడ్డి అన్నారు. గ్రామాభివృద్ధికి కేటాయించిన నిధులను ప్ర జాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించి గ్రామం అభి వృద్ధివైపు ముందడు గు వేస్తుందని ఆమె సోమవారం ఆంధ్ర జ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు.

గ్రామంలో మౌలిక వసతులు సరిగా లేవని ఆరోపణలున్నాయి

గ్రామంలో ప్రజలకు తాగునీటికోసం 15 సింగిల్ ఫేస్‌మోటార్లు, 2 పెద్దమోటార్లు ఉన్నాయి. మురుగు కాల్వలు రోడ్లు శుభ్రం చేయిస్తున్నాం.

సీసీరోడ్లు, వీదిదీపాల సరిస్థితి ఎలా ఉంది ?

సీసీరోడ్ల నిర్మాణం పనులు చేపట్టాం దానికి సంబంధించిన బడ్జెట్ ఇంకారా లేదు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఫౌష్టికాహారం అందుతుందా ?

అంగన్‌వాడీ కేంద్రాలకు ఐసీడీఎస్ ద్వారా పౌష్టికాహారం సక్రమంగానే అందుతుంది. కేంద్రాల నిర్వాహకులు అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించకుంటె వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తున్నాం వీధినిర్వహణలో అలసత్వం వహిస్తే జిల్లా అధికారులకు తెలియ జేస్తాం.

నిధులు మంజూరు అయ్యాయ

14వ ఆర్థిక సంఘం నిదులు రూ. 3 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. వాటి ద్వారా సీసీ రోడ్లు బోరు మోటర్లు, సింగిల్ పేస్ మోటర్లకు మరమ్మత్తులు చేయించాం.

మిషన్‌భగీరథ పనులు చేపడుతున్నారా

గ్రామ పంచాయతీకి మిషన్‌భగీరథ పనులలో భాగంగా 60 వేల లీటర్ల నీటి సామర్థ్యం ట్యాంకు పనులు ప్రగతిలో ఉన్నాయి దానికి సంబంధించిన రూ. 20 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి.

విద్యుత్ సరఫరా ఎలా ఉంది ?

గ్రామంలో విద్యుత్ సరఫరా సరిగా లేదు. గ్రామానికి పాత ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో 30 ఏళ్ళ కింద ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు చిన్న పాటి వర్షం వస్తే నేలబడి పోతున్నాయి. ట్రాన్స్‌కో అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జూరాల డిస్ట్రిబ్యూటరీ కాల్వలకు

సాగునీటి నిలిపివేత

- అడ్డుకొనేందుకు రైతుల యత్నం
- వారబందీగా విడుదల చేస్తామంటున్న అధికారులు



అధికారులతో వాదిస్తున్న రైతులు

ఆత్మకూర్: ఖరీఫ్ సాగుకు ఆదిలోనే ఆటంకం ఎదురైంది. రైతు ఇప్పుడిప్పుడే నారుమళ్లు పూర్తి చేసుకొని వరినాట్లు పెడుతుంటే జూరాల ప్రాజెక్టు అధికారులు సోమవారం వారికి షాక్ ఇచ్చారు. ప్రధాన ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ 0.1 నుంచి రామన్‌పాడు రిజర్వాయర్ వరకు ఉన్న డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సాగునీరు నిలిపివేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హుటాహుటిన ఎగువ నుంచి ప్రాజెక్టుకు నీరు రావడం లేదని ఎడమ కాలువ అనుసంధానంగా ఉన్న డిస్ట్రిబ్యూటరీ కాలువలకు నిలిపివేశారు. డీ -1, డీ -2, డీ -3, డీ- 4, డీ-5, డీ -6, డీ - 7 డిస్ట్రిబ్యూటరీ కాలువతోపాటు డీపీ1, డీపీ2, డీపీ3 కాలువలకు సాగునీరు నిలిపివేయడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు.

అడ్డుకొనే ప్రయత్నం చేసిన రైతులు

జూరాల ప్రాజెక్టు అధికారులు ప్రధాన ఎడమ కాలువకు అనుసంధానంగా ఉన్న కాలువలకు సాగునీరు నిలిపివేస్తుండగా మూలమళ్ల, నందిమళ్ల గ్రామాల వద్ద ఉన్న రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఇప్పుడే పైర్లు వేసుకుంటున్నాం. అంతలోనే సాగునీరు నిలిపివేస్తే ఎలా అని అడ్డుకొనే ప్రయత్నం చేసినట్లు తెలిసింది.

అధికారుల తీరుపై రైతుల మండిపాటు

జూరాల ప్రాజెక్టులో నీరు తగ్గినప్పుడు ప్రధాన ఎడమ కాలువ ద్వారా దిగువకు పోకుండా తగ్గించాలని కానీ అనుసంధాన డిస్ట్రిబ్యూటరీ కాలువల ద్వారా సాగునీరు బందు చేస్తే ఎలా అని పలు గ్రామాల రైతులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 316.64 నీటి లెవెల్ ఉండగా ప్రధాన ఎడమ కాలువ ద్వారా 1.9 ఎత్తు షట్టర్‌లను ఎత్తి 1200 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టులో నీరు అందచేయాలంటే ఎడమ కాలువ ద్వారా దిగువకు ఎక్కువ పోకుండా ఆపుకోవాల్సిన అధికారులు పిల్ల కాలువలను బందు చేయిస్తే ఏం ప్రయోజనం ఉంటుందని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.

వారబందీగా నీటి విడుదల....

ప్రాజెక్టులో నీటి లేని కారణంగానే డిస్ట్రిబ్యూటరీ కాలువలను బందు చేశామని, ఎగువ నుంచి ప్రాజెక్టు నీరు రావడం లేదు. ప్రధాన ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల కొనసాగిన డిస్ట్రిబ్యూటరీ కాలువలకు మాత్రం రెండు రోజులకు ఒక్కసారి వదిలే ప్రయత్నం చేస్తాం. రైతులు సహకరించాలి.

- శ్రీధర్, జూరాల ప్రాజెక్టు ఈఈ

రైతుల పక్షాన ఆందోళన చేస్తాం

ప్రధాన ఎడమ కాలువ ద్వారా అధికారులు ఇష్టానుసారంగా కిందికి సాగునీటిని వదులుతూ ఈ ప్రాంత రైతులను ఇబ్బందికి గురి చేయడానికి డిస్ట్రిబ్యూటరీ కాలువలు బందు చేయడం ఎంతవరకు న్యాయమని టీడీపీ ఆత్మకూర్ మండల నాయకులు రామలక్ష్మారెడ్డి, బాలకిష్టారెడ్డి, ఎస్‌టీడీ శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యుడు అశ్వినికుమార్, పుట్నాల రమేష్, తిరుపతయ్యగౌడ్, సర్పంచు వెంకటేష్ ప్రశ్నించారు. వారబందీ పేరుతో ఆత్మకూర్, అమరచింత మండలాల రైతులకు ఇబ్బంది కల్గించాలని చూస్తే వారిపక్షాన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. రైతులు వరినాట్లు పెట్టుకుంటున్న ఈ సమయంలో ప్రాజెక్టు చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా డిస్ట్రిబ్యూటరీ కాలువలు నిలిపివేసి వారబందీ అనడం సిగ్గు చేటు అయిన విషయమని వారు పేర్కొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల అరెస్ట్

గద్వాలక్రైం: జోగుళాంబ గద్వాల జిల్లాలో సోమవారం నలుగుగురు బెట్టింగ్ రాయుళ్లను అరెస్టు చేసినట్లు పట్టణ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. గతంలో 15 మంది నిర్వాహకులను అరెస్టు చేసిన విషయం విదితమే. మొదట వేణు అపార్ట్‌మెంట్‌లో ప్రధాన నిందితుడైన అయిజకు చెందిన రాఘవాచారితో వీరికి సత్సంబంధాలుండి నిర్వాహకులుగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించి వీరిని అదుపులోకి తీసుకున్నారు. సోమవారం అరెస్టు చేసినవారిలో గద్వాలకు చెందిన ధనX సింగ్, నరేష్ గౌడ్, అయిజకు చెందిన ఏబు, కర్నూల్‌కు చెందిన మాధవకృష్ణతోపాటు గద్వాల పట్టణ ఎస్ఐ అదుపులోకి తీసుకుని వారి నుంచి నాలుగు సెల్ఫోనX లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

విధి నిర్వహణలో ఆగిన ఉపాధ్యాయుడి ఊపిరి !

- కన్నీటిపర్యంతమైనతోటి ఉపాధ్యాయులు



రామిరెడ్డి(ఫైల్)

మానవపాడు : విధినిర్వహణలో ఓ ఉపాధ్యాయుడు మృతిచెందిన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడులో సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మానవపాడు జిల్లా పరిషతX ఉన్నత పాఠశాలలో 23మంది ఉపాధ్యాయులున్నారు. వారిలో రామిరెడ్డి అనే ఉపాధ్యాయుడు 24జూలై 2009లో బదిలీపై మానవపాడుకు వచ్చారు. సోమవారం మధ్యాహ్నం 2గంటల సమయంలో కాస్త అస్వస్థతగా ఉందని తోటి ఉపాధ్యాయులతో చెప్పాడు. భోజన విరామం తర్వాత క్లాస్ లేకపోవడంతో విశ్రాంతి గదిలో కుర్చీలో సేద తీరుతూ ఒక్కసారిగా కింద పడిపోయాడు. శబ్ధం రావడంతో గదిలోకి ఉపాధ్యాయులు వెళ్లి చూడగా అచేతనస్థితిలో రామిరెడ్డి ఉన్నాడు. వెంటనే అతన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించా రు. అప్పటివరకు అందరితో కలిసి భోజనం చేసిన రామిరెడ్డి తమతో లేడని తెలిసి తోటి ఉపాధ్యాయులు కన్నీ టిపర్యంతమయ్యారు. రామిరెడ్డి వివాదాలకు దూరంగా ఉంటూ, ఎంతో ఆప్యాయంగా పలకరించేవారని తోటిఉపాధ్యాయులు తెలిపారు. ఎనిమిదేళ్లుగా విద్యార్థులతోనే కాకుండా తల్లిదండ్రులతోనూ మంచి అనుబంధం ఉందని ఉపాధ్యాయులు మురళీధర్, రామేష్‌గుప్త, నాగేందర్‌రావు, మద్దిలేటిలు తెలిపారు. రామిరెడ్డి మృతికి డీఈఓ వేణుగోపాల్ సంతాపం తెలిపినట్లు చెప్పారు. రామిరెడ్డికి భార్య వేణమ్మ, ఇద్దరు కూమార్తెలున్నారు. ఈయన స్వగ్రామం అయిజ మండలం చిన్నతాండ్రపాడు. మంగళవారం స్వగ్రామంలోనే అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన మృతికి సంతాపంగా మంగళవారం పాఠశాలకు సెలవు ప్రకటించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

నాగర్‌కర్నూల్ క్రైం : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు వ్యక్తులు మృతిచెందారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో యువ రైతు కుర్వ మొగులాల్(32) మృతి చెందినట్లు ఎస్సై పురుషోత్తం సోమవారం తెలిపారు. నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని మంతటి గ్రామానికి చెందిన మొగులాల్ పత్తి చేనుకు క్రిమిసంహారక మందు కొట్టేందు కు అత్తగారి దగ్గర తైవాన్ స్ప్రే పంప్ తెచ్చేందుకు పెద్దముద్దనూరు గ్రామానికి ద్విచక్రవాహనంపై ఆదివారం సాయంత్రం వెళ్తుండగా వనపట్ల స్టేజి సమీపంలో ఇండికా కారు ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. హైదరాబాద్‌కు చెందినకొందరు ఇండికా కారులో దైవదర్శనం కోసం నాయినోనిపల్లి మైసమ్మ దగ్గరకు వెళ్లి తిరిగి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మృతుడి భార్య పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బాధిత కుటుంబానికిఅప్పజెప్పినట్లు ఎస్సై తెలిపారు.

బైక్ ప్రమాదంలో యువకుడు..

నారాయణపేటటౌన్: బైక్ ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట మండలం పెద్దజట్రం వద్ద సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పెద్దజట్రం గ్రామానికి చెందిన అరుణ్‌కుమార్, రాజేష్‌లు బైక్‌పై పేటకు వెళ్తుండగా చిన్నజట్రం వద్ద రోడ్డుపై ఆంజనేయులు అనేవ్యక్తి రావడంతో అతన్ని ఢీకొట్టారు. దాంతో అరుణ్‌కుమార్ తలకు తీవ్ర గాయాలుకాగా, వెనుకనున్న రాజేష్‌కు గాయాలు కాలేదు. ఆంజనేయులు కాలుకు గాయమైంది. అరుణ్‌కుమార్‌ను చికిత్స కోసం పేట ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయగా పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. అరుణ్‌కుమార్ చికిత్స పొందుతూ ఉదయం మృతిచెందినట్లు బసవాపురం రాజు ఫిర్యాదు మేరకు ఎస్ఐ యాదగిరి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుసూదనX గౌడ్ తెలిపారు.

డీసీఎం ఢీకొని ఒకరు..

కృష్ణ: డీసీఎం ఢీకొని బైక్ నడుపుతున్న వ్యక్తి మృతిచెందిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా కృష్ణమండలం గుడెబల్లూర్ గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కర్ణాటక రాష్ట్రం సిరివార్ గ్రామానికి చెందిన కిరణ్ (39) తన బైక్‌పై మక్తల్‌కు వెళ్తుండగా హైదరాబాద్ నుంచి వస్తున్న డీసీఎం బైకును ఢీకొట్టడంతో కిరణ్ తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ఆసుపత్రికి తరలించామన్నారు.

వివాహిత అదృశ్యం: కేసు నమోదు



విమలాబాయి

మిడ్జిల్ :మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం భైరంపల్లి గ్రామానికి చెందిన విమలాబాయి ఈ నెల 19 నుంచి కనిపించటంలేదని ఎస్సై ఆవు ల సైదులు సోమవారం తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. భైరంపల్లికి చెందిన విఠోబ భార్య విమలాబాయి ఈ నెల 19న ఇంటినుంచి బయటకు వె ళ్లి తిరిగిరాకపోవడంతో బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో ఆమె తమ్ముడు లక్ష్మీకాంత్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు తెలిపారు. తెలిసిన వారు మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సెల్ నెంబర్, 9440900911కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని ఎస్సై ఆవుల సైదులు కోరారు.

విద్యార్థి అదృశ్యం



నాగరాజు

ఇటిక్యాలరూరల్ : జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని ఉదండాపురం గ్రామానికి చెందిన నాగరాజు అనే విద్యార్థి అదృశ్యమైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఇటిక్యాల ఎస్ఐ జగదీశ్వర్ కథనం ప్రకారం హైదరాబాదు నారాయణ కాలేజ్‌లో ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థి నాగరాజు ఆదివారం ఇంటినుంచి తల్లిదండ్రులు ఇచ్చిన సెల్ ఫోన్ తీసుకుని బయలుదేరాడు. ఆదివారం సాయంత్రం దాకా సెల్‌ఫోన్ అందుబాటులో ఉందని, అనంతరం అందుబాటు లో లేకపోవడంతో కాలేజ్‌లో ఆరా తీయగా అక్కడికి వెళ్లకపోవడంతో సోమవారం ఇటిక్యాల ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. విద్యార్థి అదృశ్యం అనుమానాస్పదంగా ఉందని, పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

మంత్రి జూపల్లి హామీపై హర్షం

కొల్లాపూర్ రూరల్: జిల్లా కేంద్రంలో ఫొటో గ్రాఫర్స్‌కు సొంత భవనం కోసం రూ.10 లక్షలు ఇస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించడంపై ఆ సంఘం కొల్లాపూర్ యూనియన్ తాలూకా అధ్యక్షుడు కట్టా శ్రీనివాసులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఫొటో గ్రాఫర్ల సమస్యలను కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

సినిమా సమాచారం

వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : నేనేరాజు నేనే మంత్రి

వాల్ పోస్టర్ విడుదల


కొల్లాపూర్‌లో పోస్టర్ విడుదల చేస్తున్న ఉద్యోగులు

కొల్లాపూర్ రూరల్: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న టీఎస్‌సీపీఎస్‌ఈఏ తలపెట్టిన కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఉద్యోగులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న లక్షా20వేల, 571 మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు సీపీఎస్ మూలంగా రోడ్డునపడే పరిస్థితి ఉందన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి 1980లో పెన్షన్ రూల్స్‌ను ప్రతి ఉద్యోగికి వర్తింపజేస్తూ భద్రత కల్పించాల ని వారు డిమాండ్ చేశారు. నాయకులు బూగి కృష్ణప్రసాద్, డీటీ ఎక్బాల్, ఆర్ఐ రాజేశ్వరి, వీఆర్వోలు చెన్నయ్య, కురుమ య్య, శ్రీరాములు, సత్యనారాయణ, అనిత, రమణబాయి, లక్ష్మి, కాంత్ రెడ్డి, మల్లేష్, గణేష్ పాల్గొన్నారు.

ప్రజావాణికి ఎనిమిది ఫిర్యాదులు

కోడేరు: ప్రజావాణిలో ఎనిమిది ఫిర్యాదులు వచ్చినట్లు తహసీల్దార్ కృష్ణయ్య సోమవారం తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. కార్యక్రమానికి అధికారులు చాలావరకు గైర్హాజర్ కావడంతో ఫిర్యాదుదారులు మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఏవో శ్రీరాం, ఎంఈవో ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

స్థలాన్ని సర్వే చేయాలంటూ ప్రజావాణిలో ఫిర్యాదు

కొల్లాపూర్ రూరల్: మండల కేంద్రంలో సోమవారం ప్రజావాణిలో వాల్మీకి యువజనబృందంవారు పంచాయతీకి చెందిన స్థలాన్ని సర్వే చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కొల్లాపూర్ నగరపంచాయతీ స్థలాన్ని మజీద్ కమిటీవారు ఉర్దూ పాఠశాలకొరకు కబ్జాచేసి సెప్టిక్ ట్యాంక్ నిర్మించారని, దాని మూలంగా వాసన వస్తోందని, వెంటనే ఖాళీ స్థలంపై సర్వే చేయాలని వారు కోరారు.

విశ్వ బ్రాహ్మణుల గ్రామ కమిటీ ఎన్నిక

కోడేరు: మండల పరిధిలోని నార్యాయిపల్లి గ్రామంలో విశ్వబ్రాహ్మణుల గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రమేష్, ఉపాధ్యక్షుడిగా దేవేంద్రం, కార్యదర్శి దేవయ్య, సహాయకార్యదర్శిగా విష్ణుమూర్తి, కోశాధికారి భానుమూర్తి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

ఇందిరమ్మ బిల్లుల పరిశీలన

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలో సోమవారం తహసీల్దార్ వెంకటరమణ ఇందిరమ్మ బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గతంలో కట్టిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసినవి, అసంపూర్తిగా వదిలివేసిన వాటికి సంబంధిదించిన రికార్డులను పరిశీలించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉశేన్, ఆర్ఐ హన్మంత్, పంచాయతీ రాజ్ ఏఈ సాయిరాం, వీఆర్వో సత్యనారాయణ, వీఆర్ఏ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల గౌడ సంఘం కమిటీ ఎన్నిక


నియామక పత్రం ఇస్తున్న నాయకులు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో తెలంగాణ గౌడ సంఘం కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. అధ్యక్షుడిగా పట్టర్ల భాస్కర్‌గౌడ్, సలహాదారులుగా పి.జనార్దన్ గౌడ్, వం గ మేమనాథ్‌గౌడ్, విష్ణుగౌడ్, ఉపాధ్యక్షులుగా పటవర్ల రామన్ గౌడ్, సీతారామన్ గౌడ్, అధికార ప్రతినిధిగా విష్ణుగౌ డ్, ప్రధాన కార్యదర్శిగా సురేందర్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా బాలరాజుగౌడ్, కోశాధికారిగా మాచర్ల రవికుమార్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా మధుగౌడ్, సోమన్నగౌడ్, రాజన్నగౌడ్‌లను ఎన్నుకున్నారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

పెద్దకొత్తపల్లి: ఈ నెల 25నుంచి ప్రారంభం అయ్యే గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని తహసీల్దార్ అశోక్ కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకులపెద్దలు, వివిధ పార్టీల నాయకులు, పోలీస్‌ల ఆధ్వర్యంలో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వినాయకుని విగ్రహాలు ప్రతిష్ఠించే వా రు అనుమతులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటరమణ, జడ్పీటీసీ సింగారం వెంకటయ్య, ఇన్ చార్జి ఎంపీడీవో విజయ్‌కుమార్, ఏఎస్ఐ ఆల్యుద్దీన్, హెడ్‌కానిస్టేబుల్ శంకరయ్య, చాంద్‌భాషా, వెంకటేష్, శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఈ దారి.. బురద దారి

- రోడ్డుపైన చేరిన మురుగు నీరు
- ఇబ్బందుల్లో విద్యార్థులు, రైతులు

నా దారి.. రహదారి అని నరసింహ సినిమాలో రజనీకాంత్ డైలాగ్ చెబుతాడు.. అచ్చం అదే తరహాలో పెద్దకొత్తపల్లి ఎస్సీ వసతిగృహ విద్యార్థులు మా దారి.. బురద దారి అని చెబుతున్నారు. రజనీకాంత్ డైలాగ్‌కు సినిమా హాల్లో ఈలలు, కేకలు, చప్పట్ల మోత మోగితే.. ఈ విద్యార్థుల ఆవేదన అరణ్యరోదనే.


మురుగునీరు, బురదతో అస్తవ్యస్తంగా ఉన్న పెద్దకొత్తపల్లి ఎస్సీ హాస్టల్‌కు వెళ్లే రహదారి

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహానికి వెళ్ళే రహదారి మురుగునీరు చేరి బురద మయమైంది. దీంతో విద్యార్థులు వసతిగృహానికి చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పెద్దకొత్తపల్లి బీసీ కాలనీలో ఎస్సీ బాలుర వసతి గృహం ఉంది. హాస్టల్ ముందున్న రోడ్డుపై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నిత్యం విద్యార్థులు వసతి గృహం నుంచి పాఠశాలకు వెళ్లాలంటే ఈ మురుగునీటిలో అవస్థలు పడాల్సిందే. రైతులు కూడా ఇదేదారి గుండా పొలాలకు వెళ్లాల్సి ఉంది. దీంతో వారికీ ఇబ్బందులు తప్పడంలేదు. గుంతలో మొరం పోసి శుభ్రం చేయకపోవడంతో దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో వసతి గృహ విద్యార్థులు దోమల బెడదకు తాళలేక పోతున్నారు. రహదారి ఇలాగే ఉంటే విద్యార్థులు వ్యాధుల బారినపడే అవకాశం ఉంది. ప్రభుత్వం స్వచ్ఛ భారత్ లో భాగంగా పరిసరాలు పరిశుభ్రపరచుకోవాలని పేర్కొంటున్నా స్థానిక యంత్రాంగానికి పట్టినట్లు లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బాలుర వసతి గృహం ముందు మురుగు నీటిపై మొరం పోసి రహదారిని శుభ్రం చేయాలని విద్యార్థులతోపాటు రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



రోడ్డుపై నీరు చేరి బురద ఉండటంతో ప్రతిరోజు పాఠశాలకు వెళ్లడానికి, వసతి గృహానికి చేరుకోవాలంటే ఇబ్బంది పడుతున్నాం. మురుగు నీటిమయమైన రహదారికి మరమ్మతు చేయాలి.

- బాలరాజు, వసతి గృహ విద్యార్థి

మొరం పోసి శుభ్ర పరచాలి



వసతి గృహ ఆవరణలో రోడ్డుపై మురుగునీటిలో దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. దోమలవల్ల రోగాలు వస్తున్నాయి. వెంటనే మురుగునీటిని తొలగించాలి.

- ఎం.రమేష్, వసతిగృహ విద్యార్థి

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	: 9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్‌కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

వ్యక్తిపై అడవిపంది దాడి

పెంట్లవెల్లి: కొల్లాపూర్ మండలంరామాపురంలో సోమవారం ఓ వ్యక్తిపై అడవిపంది దాడిచేసింది. బాధితుల వివరాల ప్రకారం సేవ్య ఉశేన్ రోజులాగానే పొలం దగ్గరికి వెళ్లి పని చేస్తుండగా ఎదురుగా అడవి పంది వచ్చి అతడిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాలైన ఉశేన్ ను పక్కన ఉన్న పొలంలో పని చేస్తున్న వారు గమనించి చికిత్స నిమిత్తం కొల్లాపూర్‌లోని ఆసుపత్రికి తరలించారు.

'బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలి'

పెంట్లవెల్లి: నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను వినియోగంలోకి తెచ్చి బస్సులు ఆవరణంలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పెంట్లవెల్లి యూత్ కాంగ్రెస్ నాయకుడు రఫియొద్దీన్ సోమవారం ఆర్ఐ గోవిందరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ ఉపయోగంలో లేకపోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో బస్టాండ్ ఆవరణలో నిత్యం ప్రైవేట్ వాహనాలు నిలుపుతున్నారని పేర్కొరు. గ్రామంలోని చెత్తనంతా బస్టాండ్ ఆవరణలో తెచ్చి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బస్టాండ్‌ను వినియోగంలోకి తెచ్చి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లింగం, వేటూరివెంకటయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పెద్దకొత్తపల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనను అందించాలని తహసీల్దార్ అశోక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నకారుపాముల ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో వెంకటరమణమ్మ, సర్పంచ్ ఎల్లమ్మ, కో ఆప్షన్ సభ్యులు ఎండి. సలీం తదితరులు పాల్గొన్నారు.

ఆరో రోజుకు తపాలా ఉద్యోగుల సమ్మె


ఉద్యోగులకు సంఘీభావం తెల్పుతున్న సర్పంచ్

పెంట్లవెల్లి:మండల కేంద్రంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె సోమవారం ఆరో రోజుకు చేరింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోట్ల సురేందర్ వారికి సంఘీభావం తెలిపారు. ఉద్యోగులు మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టును అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామీణ తపాలా ఉద్యోగులను టార్గెట్ పేరుతో వేధిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తపాళ ఉద్యోగులను సివిల్ సర్వెంట్స్‌గా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు డిష్ శేఖర్, మాజీ వైస్ ఎంపీపీ హన్మంత్, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, తపాలా ఉద్యోగులు జాఫర్, కిషోర్, రాము తదితరులు పాల్గొన్నారు.

రుబెల్లా వాక్సిన్ విద్యార్థులకు తప్పనిసరి


చిన్నకారుపాములలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

పెంట్లవెల్లి: ప్రతి విద్యార్థికి రుబెల్లా టీకాలను తప్పనిసరిగా వేయించాలని తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు టీకాలు వేయడం మూలంగా రోగనిరోధక శక్తి వస్తుందన్నారు. అలాగే తట్టు లాంటి వ్యాధులు దరిచేరవన్నారు. సర్పంచ్ ఉశేన్, ఆర్ఐ హన్మంత్, ఏఎన్ఎం మంజుల, వీఆర్వో సత్యం పాల్గొన్నారు.

విద్యార్థులకు రుబెల్లా టీకాలు

సింగోటం (కొల్లాపూర్ రూరల్): సింగోటం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు రుబెల్లా టీకాలు వైద్యాధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15సంవత్సరాల విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సిన్ కచ్చితంగా ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కురుమయ్య, ఉప సర్పంచ్ బాలమ్మ, ఏఎన్ఎం రమణమ్మ, ఆశ కార్యకర్తలు పాలొన్నారు.

ప్రతి చిన్నారికి రుబెల్లా టీకాను వేయించాలి

పెద్దకొత్తపల్లి: రుబెల్లా టీకాలను ప్రతి చిన్నారికి తప్పనిసరిగా వేయించాలని తహసీల్దార్ బి.అశోక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నకారుపాముల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రుబెల్లా టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చదువుతున్న విద్యార్థులకు గ్రామంలో ఇంటింటికీ తిరిగి రుబెల్లా టీకాలను వేయాలన్నారు. ఈ టీకాలను వాడం మూలంగా విద్యార్థులు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీడీపీవో వెంకటరమణమ్మ, సర్పంచ్ ఎల్లమ్మ, కో ఆప్షన్ సభ్యులు ఎండి. సలీం తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్లు ప్రవేశపెట్టాలి

తెలకపల్లి : పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టాలని నాగర్‌కర్నూల్ జడ్పీటీసీ కొండా మణెమ్మ కోరారు. సోమవారం స్థానిక సీఎల్‌ఆర్ కళాశాలలో మహిళలకు పార్లమెంట్‌లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. తెలకపల్లి మండల వైస్ ఎంపీపీ నరేందర్‌గౌడ్, అంజన్‌రావు, యాదవరెడ్డి, శ్రీనిధి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్



శ్రీరమణ:	లై
రామకృష్ణ :	నేనే రాజు నేనే మంత్రి
రవి :	జయ జానకి నాయక

గ్యాస్ ఏజెన్సీల ఫోన్ నంబర్లు

హెచ్‌పీ గ్యాస్	08540-226218
భారత్ గ్యాస్	08540-224446

కూరగాయల ధరలు

టమాట	రూ.40	చిక్కుడు	రూ.32
వంకాయ	రూ.34	క్యాప్సికమ్	రూ.80
బెండకాయ	రూ.20	క్యాలీఫ్లవర్	రూ.30(1)
పచ్చి మిర్చి	రూ.35	చేమగడ్డ	రూ.60
గోకరకాయ	రూ.20	ఉల్లిగడ్డ	రూ.40
బీరకాయ	రూ.24	ఆలుగడ్డ	రూ.16
దోసకాయ	రూ.15	బీట్‌రూట్	రూ.40
దొండకాయ	రూ.16	మునగ	రూ.10(2)
కాకరకాయ	రూ.24	కిరదోస	రూ.80
క్యారెట్	రూ.60	ఆకుకూరలు	రూ.10 (5)
క్యాబేజీ	రూ.40		

బంగారు, వెండి ధరలు

బంగారం (10గ్రా):	రూ. 30,000
వెండి (కిలో):	రూ. 41,200

పచ్చని బడి


మొక్కలు నాటుతున్న విద్యార్థులు

- గౌరెడ్డిపల్లి పాఠశాల
- చెట్లతో నిండిన ఆవరణ
- విద్యార్థులకు ఆహ్లాదం
- మొక్కల రక్షణకు చర్యలు
- ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో...


పాఠశాల ఆవరణలో ఏపుగా పెరిగిన మొక్కలు

తెలకపల్లి: ఆ పాఠశాల ఆవరణలో అడుగుపెట్టగానే పచ్చదనంతో కమ్మేసిన వృక్షాలు, ఏపుగా ఎదుగుతున్న మొక్కలు స్వాగతం పలుకుతాయి. నాటిన ప్రతి మొక్కను విద్యార్థులు రక్షించడంతో అవి చెట్లు, వృక్షాలుగా మారాయి. దీంతో పాఠశాల పరిసరాలు పచ్చదనంతో ఉట్టిపడుతున్నాయి. విద్యార్థులకు చల్లటి గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం అందుతోంది. గౌరెడ్డిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పచ్చదనానికి ప్రత్యేకతగా నిలుస్తోంది. పాఠశాల ఆవరణలో 100 వృక్షాలున్నాయి. నాటిన ప్రతి మొక్కను రక్షించడంతో పాఠశాల ఆవరణ పచ్చదనంతో కళకళాడుతోంది.

నాటి మొక్కలే నేడు వృక్షాలుగా....

ఆవరణ సుమారు 15 ఏళ్ల క్రితం చదివిన విద్యార్థులు, ఉపాధ్యాయులు అప్పట్లో మొక్కలు నాటారు. వాటికి రోజూ నీళ్లు పోసి పెంచారు. మొక్కల సంరక్షణలో విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా ఎదిగా యి.ప్రతి విద్యార్థి మొ క్కలు నాటుతున్నారు. అవి ముందు తరాల వారికి వృక్షాలుగా ఎదిగి నీడనందించేందుకు దోహదపడుతున్నాయి.

మొక్కల సంరక్షణలో

పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను కాపాడేందుకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యతగా పనిచేస్తున్నారు. మొక్క రక్షణకు ఉపాధ్యాయులు తరగతుల వారిగా గ్రూప్‌లు ఏర్పాటు చేశారు. సాయంత్రం వేళల్లో విద్యార్థులు మొక్కలకు నీళ్లు పోసి ఇంటికి వెళుతున్నారు.

నీళ్లు పోసి కాపాడుతున్నాం

మేమంతా నీళ్లు పోసి మొక్కలను కాపాడుతున్నాం. గ్రీన్‌కోర్ కమిటీ ఆధ్వర్యంలో మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకున్నాం. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రుడు, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, మోహనచారి, షంషోద్దీన్, రఘురాంరెడ్డి, తేజ్య, అరవింద్ ఎంతగానో సహకరిస్తున్నారు.

సమష్టిగా కృషి చేస్తున్నారు : జీహెచ్‌ఎం చంద్రుడు



పాఠశాల ఆవరణలో నాటిన మొక్కల రక్షణకు ఉపాధ్యాయులు, విద్యార్థులు సమష్టిగా కృషి చేస్తున్నారు. మొక్కలకు నీరు పోయడం, వాటి చుట్టూ గుంతలు తీయడం, పిచ్చి మొక్క లు తొలగించి మొక్కలు ఏపుగా ఎదిగేలా చూస్తున్నారు. కాపాడిన విద్యార్థులకు గణతంత్ర్య దినోత్సవ వేడుకల రోజు బహుమతులు అందించి ప్రోత్సాహిస్తున్నాం.

గ్రామపంచాయతీగా గుర్తించండి

కందనూలు: పెద్దకొత్తపల్లి మండలంలోని నక్కలపల్లి గ్రామాన్ని గ్రామపంచాయతీగా గుర్తించాలని ఆ గ్రామస్థులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఎంతో కాలంగా వెన్నచెర్ల గ్రామానికి హామ్లేట్ గ్రామంగా నక్కలపల్లి గ్రామం ఉండడంతో సర్పంచ్, ఎంపీటీసీ, ప్రజాప్రతినిధుల పదవులు ఆ గ్రామానికే దక్కుతున్నాయని వారు పేర్కొన్నారు. నక్కలపల్లి జనాభా దాదాపుగా సుమారు 600కు పైగా జనాభా ఉన్నప్పటికి మా గ్రామానికి గ్రామపంచాయతీగా కేటాయించకపోవడం దారుణమన్నారు. గ్రామానికి సీసీ రోడ్డు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులెదుర్కుంటున్నారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు మా గ్రామాన్ని పట్టించుకోవడం లేదన్నారు. గ్రామస్థులు శ్రీనివాస్‌యాదవ్, కొత్త శంకర్‌రెడ్డి, భాస్కర్, రామేశ్వరయ్య, కుర్మయ్య, వీరాచారి, వెంకటస్వామి, మహేష్, చిన్న శ్రీను, బాలస్వామి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సెర్ఫ్ ఉద్యోగుల డిమాండ్‌లను పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్ టౌన్: సెర్ప్ మండల స్థాయి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ జడ్పీటీసీ కొండా మణెమ్మ డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెర్ప్ మండల స్థాయి ఉద్యోగులు జిల్లా కేంద్రంలోని మండల సమాఖ్య ముందు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి 6వ రోజుకు చేరింది. సమ్మెకు నాగర్‌కర్నూల్ జడ్పీటీసీ, ఎంపీపీ కొండా మణెమ్మ, బండి శాంతమ్మలు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.ఉద్యోగులు ర్యాలీగా వెళ్ళి కలక్టరేట్ ప్రజావాణిలోడీఆర్వో మధుసూదనX నాయకు వినతిపత్రం అందజేశారు.

స్కూల్‌గేమ్స్‌ను ప్రారంభించిన ఎంపీపీ


గొరిటలో ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ జయలక్ష్మి

తిమ్మాజిపేట: మండలస్థాయి స్కూల్‌గేమ్స్‌ను ఫెడరేషన్ పోటీలను సోమవారం తిమ్మాజిపేట ఎంపీపీ జయలక్ష్మి ప్రారంభించారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలను మండల పరిధిలోని గొరిట గ్రామంలో నిర్వహించారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలలో రాణించాలని ఆమె పిలుపునిచ్చారు. ఎంపీడీఓ రామ్మూర్తి, ఎంఈఓ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

40శాతం మొక్కజొన్న పంట నష్టం

- జిల్లా వ్యవసాయాధికారి బైరెడ్డి సింగారెడ్డి


పత్తిపంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

తిమ్మాజిపేట: జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వల్ల మొక్కజొన్న పంట మాత్రం 40 శాతం దెబ్బతిన్నదని జిల్లా వ్యవసాయాధికారి బైరెడ్డి సింగారెడ్డి అన్నారు. మండల ప్రత్యేక అధికారిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన సోమవారం ప్రజావాణిలో పాల్గొన్న అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో మొక్కజొన్న పంట నష్టంపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులు 7వేల 702 ఎకరాలు మొక్కజొన్న పంట వేశారన్నారు. సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం ఉన్న 4 మండలాలను గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో రైతులువేసినమొక్కజొన్న పంటను మండల వ్యవసాయాధికారులు, ఏఈఓలు పరిశీలించినట్లు ఆయన తెలిపారు. గమ్మకొండ గ్రామ సమీపంలో శ్రీనివాస్‌రెడ్డి అనే రైతు వేసిన పత్తిపంటలను ఆయన పరిశీలించారు. వ్యవసాయాధికారి శ్రీవాణి, ఏఈఓలు ఉన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీపై సమీక్ష


బతుకమ్మ చీరల పంపిణీపై సమీక్ష నిర్వహిస్తున్న తహసీల్దార్

తిమ్మాజిపేట: బతుకమ్మ చీరల పంపిణీపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయంలో వీఆర్వోలు, ఐకేపీ సిబ్బంది, చౌకధర దుకాణ డీలర్లతో సమావేశమై చర్చించారు.

ఎంఆర్ టీకాతో వ్యాధులు దూరం

- జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ సాయినాథ్‌రెడ్డి



విద్యార్థులకు ధృవపత్రాలను అందజేస్తున్న జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ సాయినాథ్‌రెడ్డి

బిజినేపల్లి : మీజిల్స్, రుబెల్లా టీకాతో రెండు వ్యాధులు దూరమవుతాయని జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ సాయినాథ్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ సాయినాథ్‌రెడ్డి, జిల్లా అధనపు వైద్యాధికారి డాక్టర్ వెంకటదాస్, మిజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ బిజినేపల్లిలోని వశిష్ట మేధాన్స్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకా ధృవపత్రాలను అందజేశారు. డాక్టర్ దశరథం, వై. శ్రీనివాసులు, ఆర్.శ్రీను, విద్యాసాగర్, ఆర్.శ్రీనివాసులు, మంగమ్మ, విజయలక్ష్మి, యాదగిరి, నాగవలి తదితరులున్నారు.

మండలంలోని లింగసానిపల్లి గ్రామపాఠశాలలో సోమవారం నాడు విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకాలు వేశారు. పాలెం వైద్యాధికారి డాక్టర్ సంధ్యా కిరణ్మయి ఐదు సంవత్సరాల నుండి 12సంవత్సరాలలోపు ఉన్న చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా టీకాలు వేసుకోవాలని సూచించారు. తద్వారా తట్టు మరియు రుబెల్లా వ్యాధి నుండి విముక్తి కలుగుతుందన్నారు. సర్పంచ్ నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గోవర్ధన్‌రెడ్డి, హెచ్‌ఎం కిషన్‌రావు, సుమతి వెంకట్‌రెడ్డి, చలపతిరావు, శ్రీవాణి, రామకృష్ణ, రూపావతి, వైద్యసిబ్బంది సుజాత, అబ్దుల్ మజీద్, గజవర్దనమ్మ, పద్మ, యాదమ్మ, లక్ష్మి, పుష్పవతి తదితరులున్నారు.

జిల్లా కేంద్రంలో బీసీ భవనX ను నిర్మించాలి

నాగర్‌కర్నూల్ టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో బీసీ భవనX నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాళ్ళ నిరంజనX డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలకు ఏ ఒక్క జిల్లాలో బీసీ భవనX లేదని, దీనితోనే ప్రభుత్వానికి బీసీ సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధి అర్థం అవు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవిందర్‌గౌడ్, నాయకులు తిరుపతయ్య, నేష లక్ష్మయ్య, లక్ష్మణాచారి, సుధాకర్‌గౌడ్, విద్యార్థి సంఘం నాయకులు అరవింద్‌చారి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలి

తెలకపల్లి: ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల అధ్యక్షుడు అజయ్ కోశాధికారి, శ్రీనివాస్ గౌడ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలోసంఘం ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, పీఆర్టీయూ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, టీఎస్‌యూపీఎస్ మండల నాయకలు బాలరాజు, సునీల్, ఆర్‌యూసీపీపీఎస్ నాయకులు కృష్ణయ్య, ఆనంద్, పీపీయూఎస్ నాయకుడు రాజారెడ్డి, మల్లేష్, బీసీటీఏ నాయకులు భాస్కర్, వెంకటేష్, పి.వెంకటయ్య, ఎస్‌టీయూ నాయకులు ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



● మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
● పూజలకు మట్టి గణనాథులే మంచిది
● మట్టి లంబోదరులను తయారు చేయడంలో మేము సైతం


తండ్రి బాటలో తనయుడు

స్థానిక కుమ్మరి వాడకు చెందిన తండ్రి శాంతప్పను స్ఫూర్తిగా తీసుకొని తనయుడైన శివ, చందులు గత పక్షం రోజులుగా శ్రమించి 12 ఫీట్ల ఎత్తుతో భారీ మట్టి వినాయకుడిని సర్వ సుందరంగా తయారు చేశారు. శివ ప్రస్తుతం మహబూబ్ నగర్ భవిత కళాశాలలో బైపీసీ ద్వితీయ సంత్సరం చదువుతు ండగా సమయం దొరికినప్పుడల్లా మట్టి పాత్రలను తయారు చేస్తూ వినాయక విగ్రహాలను తయారు చేస్తాడు. త న సోదరుడు చందు సహాయంతో భారీ వినాయక విగ్రహాన్ని తయారు చేశారు.

● శివ ,కుమ్మరివాడ, నారాయణపేట



మట్టి గణపయ్యా నీ వెంటే మేమయ్యా



మట్టి గణపయ్యల తయారీలో దిట్ట



నారాయణపేట కుమ్మరి వాడలో విభిన్న ఆకృతు లలో తయారు చేయడంలో దిట్టగా తిరుపతి పేరును తెచ్చుకున్నాడు. చిన్న వినాయకుల నుంచి ఆరు ఫీట్ల ఎత్తుగల మట్టి వినాయకులను విభిన్న ఆకృతులలో చేస్తున్నాడు. ఐదు రోజులకు ఒక మట్టి భారీ వినాయకుడు సిద్ధం అవుతుంది. అందరితో భళా అనిపించుకుంటున్నాడు.

నారాయణపేట: ఓ బొజ్జ గణపయ్య నీవెంట మేమయ్యా .. జై బోలో మట్టి విఘ్నేశ్వ ర మహారాజ్ కిజై .. మట్టి గణపయ్యలను ప్రతిష్ఠిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. అంటూ పలువురు ముందుకు వస్తున్నారు. పూజలకు మట్టి వినాయకులే శ్రేష్ఠమని చెబుతూ మట్టి విఘ్నాధిపతులను తయారు చేయడంలో మేము సైతమంటూ కుమ్మర్లు విభిన్న ఆకృతులతో మట్టి గణాధిపతులను సర్వ సుందరంగా తీర్చిదిద్ది సిద్ధం చేశారు. రసాయన రంగులతో తయారు చేసే ప్లాస్టరాఫ్ పారిస్ సిమెంట్ విగ్రహాలకు బదులు మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలని పలు సామాజిక మాధ్యమాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రచారం చేస్తుండడంతో పాటు పర్యావరణ నిపుణులు సూచిస్తుండడంతో కొందరు మట్టి వినాయకులను ప్రతిష్ఠించేందుకు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే గణేష్ సంబరాల్లో ప్రత్యేకత చోటును సంపాదించు కున్న నారాయణపేటలో కొన్ని ఏళ్లుగా ఆర్యవైశ్య యువజన సంఘం, కుమ్మరివాడ, న్యూ జెండా కట్ట తదితర గ ణేష్ నిర్వహకులు వస్తు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపయ్యలను ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజించాలని ప్రతి ఒక్కరు సూచిస్తున్నారు.



మూడేళ్లుగా వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నాం

మూడేళ్లుగా వివిధ రకాలలో విభిన్న ఆకృతుల మట్టి వినాయకులను సిద్ధంచేసి విక్రయించాం. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుల విగ్రహాలకు ఏటేటా డిమాండ్ పెరుగుతూనే ఉంది.

● కృష్ణ, కుమ్మరివాడ, నారాయణపేట



చెంచులక్ష్మికి దిక్కెవరు ?

● శిథిలమవుతున్న మ్యూజియం ● రూ. 30లక్షలతో పునరుద్ధరణ
● రాష్ట్రంలో నాలుగు చోట్ల గిరిజన మ్యూజియాల ఏర్పాటు

అచ్చంపేట: నల్లమల అభయారణ్యంలో ఏర్పాటు చేసిన చెంచులక్ష్మి మ్యూజియం పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అటవీ అందాలు, ప్రకృతి సోయగాలు, వన్య ప్రాణుల సం చారం, పక్షుల కిలకిలరావాలకు తోడు కృష్ణమ్మ గల గలలతో అనునిత్యం సవ్వడి చేస్తూ నల్లమల అభయారణ్యంలో మమేకమై ఎంతో మంది చెంచులు జీవనం కొనసాగిస్తు న్నార ు. వారి జీవన శైలి, వారి వృత్తాంతం, వారి కళలు, సాంప్రదాయాలను అద్దం పట్టే విధంగా శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారి మన్ననూర్‌లో అటవీ ప్రాంతంలో చెంచులక్ష్మీ మ్యూజియాన్ని 2008లో రూ. 20లక్షలతో ఏర్పాటు చేశారు. ఈమ్యూజియంలో కొండ చరియలు, చెంచుల జీవన శైలికి అద్దం పట్టే విధంగా తేనె సేకరణ పద్ధతులు, చెంచుల సహజ కృత్యాలు, మారణాయుధాలు, వైద్యం కోసం ఎలా తరలించే విధానం తదితర అంశాలు కళ్ళకు అద్దం పట్టే విధంగా తయారుచేసి ఇక్కడ ఉంచారు. అనునిత్యం హైదరాబాద్-శ్రీశైలం వెళ్లే యాత్రికులు, పర్యాటకులు ఈ మ్యూజియంను సందర్శించి వారి జీవనశైలిని అర్థం చేసుకునే వారు.

శిథిలావస్థకు చేరిన మ్యూజియం

రూ.20లక్షలతో నిర్మించిన చెంచు మ్యూజియం ఆలనా పాలన లేకా శిథిలమైపోతుంది. ఒకప్పుడుపర్యాటకులతో కళకళలాడిన ఈమ్యూజియం నేడు అంధకారంలోకి నెట్టబడింది. చెంచుల జీవన విధానాన్ని అద్దంపట్టే విధంగా బొమ్మలు ఈమ్యూజియంలో ఏర్పాటు చేస్తే అవి ధ్వంసమయ్యాయి.

2008లో ఏర్పాటు అయిన మ్యూజియం

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన మ్యూజియం 2008లోనే రూ. 20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేశారు. ఈ మ్యూజియంలో నల్లమలలో జీవిస్తున్న చెంచుల జీవనవిధానానికి అద్దంపట్టే విధంగా ఆయా ఆకృతులలో బొమ్మలను తయారు చేయించి ఉంచారు. ఈ మ్యూజియంను సందర్శించాలంటే ఒక సందర్శకుని నుంచి రూ. 5 రుసుము తీసుకొని అనుమతించే వారు. కాలక్రమేనా ఈ మ్యూజియంలో బొమ్మలు ఒక్కొక్కటిగా ధ్వంసమై పోయాయి.

నాలుగు చోట్ల గిరిజన మ్యూజియాలు

రాష్ట్రంలో నాలుగుచోట్ల గిరిజన మ్యూజియాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అందులో నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూర్‌లో ఉన్న మ్యూజియం పునరుద్ధరణతో పాటు మేడారం, రంజీగోండ్, నిర్మల్ మ్యూజియాలున్నాయి.



కళ తప్పిన మ్యూజియం

ప్రతి పాదనలు పంపాం

మన్ననూర్‌లో ఏర్పాటుచేసిన చెంచు లక్ష్మీ మ్యూజియం పునరుద్దరణ కోసం రూ. 30 లక్షలు అవసరం ఉంటుందని ప్రభుత్వానికి నివేదికలు అందించాం. ఏడాదిలోపు ఈనిధులు మంజూరౌతాయని ఆశిస్తున్నాం.

● సత్యనారాయణ, క్యూరేటర్, గిరిజన సంక్షేమ శాఖ





ధ్వంసమైన ఆకృతులు

నిధులు మంజూరు కాగానే పునరుద్ధరిస్తాం

2008లో నిర్మించిన చెంచు మ్యూజియం శిథిలావస్థకు చేరుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని మన్ననూర్ చెంచు లక్ష్మీ మ్యూజియంతో పాటు మరో మూడు ప్రాంతాలలో ఈ మ్యూజియాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. మన్ననూర్‌లో ఉన్న చెంచు మ్యూజియం నిర్వహణ కోసం ఎలాంటి నిధులు లేకపోవడంతో నిర్వహణ ఇబ్బందిగా మారింది. పర్యాటకుల నుంచి సేకరించిన టికెట్ రుసుము దాదాపు రూ. 70 వేలకు పైగా ఉన్నాయి. మ్యూజియం పునరుద్దరణ కోసం ఆనిధులను వెచ్చించాలని ఐటీడీఏ పీఓ దృష్టికి తీసుకెళ్ళాం.

● సత్యానంద్, డీఈ

జూరాల.. పూడిలా

గద్వాల :జూరాల పూడిక రోజురోజుకు పెరిగిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి అత్యాధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగానే ప్రాజెక్టులు సాగునీటి కాలువలను పునరుజ్జీవనం గావించేందుకు గాను ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ఆధునీకీకరణ పనులు చేపడుతోంది. ఆయా ప్రాజెక్టులు, కాలువల ద్వారా నిర్దేశించిన ఆయకట్టుకు సాగునీటిని అందించే లక్ష్యంగా నిధులు వెచ్చిస్తోంది. ఇప్పటికే పలు ప్రాజెక్టులు, పంట కాలువలు పునరుజ్జీవనానికి నోచుకున్నాయి. ఆ కోవలోకి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును చేర్చుతే బాగుండును అన్న ఆశ రైతాంగంలో వ్యక్తం అవుతోంది. జూరాల ప్రాజెక్టును గత కొన్నేళ్ళుగా సిల్ట్ సమస్య వేదిస్తోంది. దీని వల్ల ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 11.85 టీఎంసీ నుంచి 9.6 టీఎంసీలకు పడిపోయింది. మరి కొంత కాలం ఇ లాగే సిల్ట్ సమస్యను వదిలివేస్తే అది అంతిమంగా ప్రాజెక్టు మనుగడనే ప్రశ్నార్థకం చేసే అవకాశాలు ఉంటాయని రైతాంగం అందోళన వ్యక్తం చేస్తోంది.

సమస్యల సుడిలో జూరాల

జూరాల ప్రాజెక్టు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు వరప్రదాయినీ... సాగు, తాగునీటిని అందించే ఏకైక ప్రాజెక్టు... ఇదీ ఇప్పుడు సమస్యల సుడిగుండంలో మునిగితేలుతోంది. ప్రాజెక్టులో వేలాది క్యూబిక్ మీటర్ల పూడిక పేరుకుపోయింది. దీని ప్రభావం కారణంగా ఏటా ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యంపై పెద్ద ప్రబావమే చూపుతోంది. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించే దశలో భారీ వరదలు వచ్చినప్పుడు ప్రాజెక్టుల్లో సిల్ట్ పేరుకుపోకుండా ఉండేందుకు గాను స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటు చేస్తారు. జూరాల ప్రాజెక్టులో కూడా ఐదు స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటు చేశారు. అయితే రెగ్యులేటర్లు ఏర్పాటు చేయడం మర్చిపోయారు. వాస్తవంగా ఏ సాగునీటి ప్రాజెక్టులో నైనా స్కవర్ స్లూయిస్ రంధ్రాలకు ఏర్పాటు చేసే సమయంలో రెగ్యులేటర్లు కూడా ఏర్పాటు చేస్తారు. వరదల సమయంలో అవి పనిచేసే విధంగా చూస్తారు. జూరాల ప్రాజెకు నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటయితే చేశారు కానీ వాటికి రెగ్యులేటర్లు ఏర్పాటు చేయడాన్ని విస్మరించారు. ఆ తరువాత కాలంలో చాలా సమస్యలు వచ్చి చేరాయి. నదికి వరదలు వచ్చిన సమయంలో రెగ్యులేటర్లును తెరిచి ఉంచాలి. వరదలు తగ్గుముఖం పట్టినప్పుడు తిరిగి వాటిని మూసివేయాలి. ఇలా చేయడంతో ప్రాజెక్టు వచ్చే వరద జలాల ద్వారా వచ్చి చేరే సిల్ట్ ప్రాజెక్టులో పేరుకుపోకుండా స్కవర్ స్లూయిస్ రంధ్రాల ద్వారా దిగవకు వెళ్తుంది. జూరాల ప్రాజెక్టులో సిల్ట్ పేరుకుపోకుండా ఐదు స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటుచేశారు. ప్రాజెక్టు జాతికి అంకితం అయ్యాక కొన్నేళ్ల వరకు అవి పనిచేశాయి వాటికి రెగ్యులేటర్లు ఏర్పాటు చేయకపోవడంతో సమస్య ఎ దురైంది. వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత ప్రాజెక్టులో ఉన్న నీటి నిల్వలు ఈ స్కవర్ స్లూయిస్ ద్వారా దిగువకు వెలుతున్నాయని, దీంతో ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తగ్గుతు వస్తోందని, ప్రాజెక్టు పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు వీటిని మూసి వేయాలని డిమాండ్ చేయడంతో స్పందించిన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఈ స్కవర్ స్లూయిస్ రంధ్రాలను మూసివేయించింది. అప్పటి నుంచి భారీ వరదల సమయంలో ప్రాజెక్టులో ఏటా వందలాది క్యూబిక్ మీటర్ల సిల్ట్ పేరుకు పోతూ వస్తోంది. 2009లో వచ్చిన భారీ వరద వల్ల ప్రాజెక్టులో వేలాది క్యూబిక్ మీటర్ల సిల్ట్ పేరుకుపోయిందని ప్రాజెక్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు. దీంతో ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం తగ్గుతూ వస్తోందని అభిప్రాయపడుతున్నారు. ప్రాజెక్టుకు ఉన్న స్కవర్ స్లూయిస్ మూసివేయడంతో ఏటా సిల్ట్ పేరుకుపోతుంది తప్పితే అది బయటకు వెళ్లే దారి కనిపించడం లేదు.





ఆయకట్టుపై ప్రభావం.. ?

జూరాల ప్రాజెక్టులో సిల్ట్ పేరుకపోవడంతో భవిష్యత్‌లో స్థిరీకరించిన ఆయకట్టుకు సాగునీరుఅందే అవకాశాలు ఉండవనే అభిప్రాయాలు వ్యక్తంఅవుతున్నాయి. జూరాల ప్రాజెక్టుకు బచావత్ ట్రిబ్యునల్ 17టీఎంసీలు కేటాయించింది. ప్రాజెక్టును 11.85టీఎంసీలకు డిజైన్‌చేశారు. ప్రస్తుతం 9.6టీఎంసీలు మాత్రమే నిల్వ చేస్తున్నారు. సుమారు 2.25టీఎంసీలు తక్కువగా నిల్వ చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు కింద ఆరుతడి పంటలు వేసుకోవాలని మొదటి నుంచి రైతులకు చెబుతూ వస్తున్నారు. రైతులు మాత్రం మెట్ట పంటలు సాగుచేస్తున్నారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల కింద లక్షా 2వేల ఎకరాలకు సాగునీరందిస్తామని ఐఏబీ సమావేశంలో తీర్మానించారు. 2010లో జరిగిన ఐఏబీ సమావేశంలో లక్షా 7వేల 142 ఎకరాలు ప్రాజెక్టు కింద స్థిరికరించడం జరిగిందని అధికారులు సమావేశం ముందు ఉంచారు. ఈ ఏడేళ్లలో 5,142ఎకరాలకు సాగునీరు అందలేదని తెలుస్తోంది. దీనికి కారణం సిల్ట్ ప్రభావమేనని రైతాంగం అంటోంది. ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు పునరుజ్జీవం పేరుతో ఆధునీకీరించి నట్లే వచ్చే వేసవిలోనైనా జూరాల ప్రాజెక్టును పునరుజ్జీవంలో భాగంగా సిల్ట్ తొలగించే పనులు చేపట్టాని కోరుతున్నారు.

ప్రభుత్వం వదులుకుంది..

ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికను తొలగించడానికి రెండేళ్ల క్రితం వచ్చిన అవకాశాన్ని ప్రభుత్వం వదులుకుంది. సిల్ట్ తొలగించే పనిని ఈ ప్రభుత్వం చేస్తుందన్న నమ్మకం కూడా లేదు. వేసవిలో నైనా వాటిని తొలగించే ప్రతిపాదనలు తయారు చేస్తారో లేదో వేచి చూడాలి. ఉత్తర తెలంగాణలో పలు ప్రాజెక్టులకు పునరుజ్జీవం పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు కాలువల ఎత్తు పెంపుకోసం తయారు చేసిన ప్రతిపాదనలను ఆజాబితాలో చేర్చాలి.

● డీకే అరుణ, ఎమ్మెల్యే గద్వాల



మహబూబ్‌నగర విద్యావిభాగం: జిల్లాలోని 26 మండలాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, కేజీబీవీ, గురుకుల, ప్రైవేట్ పాఠశాలలు మొత్తం 1,850 ఉన్నాయి. వీటన్నింటిలో 2,55,942 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. చైల్డ్‌ఇన్ఫోకు వీరందరి ఆధార్ నంబరును అనుసంధానం చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. ఇప్పటి వరకు 2,26,066 మంది విద్యార్థుల ఆధార్‌ను అనుసంధానం చేశారు. అంటే 86.28 శాతం మాత్రమే పూర్తిచేశారు. అత్యధికంగా 95శాతం హన్వాడ, సీసీ కుంట, రాజాపూర్, నవాబ్‌పేట మండలాల్లో, మరో 11 మండలాల్లో 90శాతానికిపైగా పూర్తి చేశారు. ఏడు మండలాల్లో 80 నుంచి 90 శాతం అనుసంధానం చేశారు. మిగతా నాలుగు మండలాలు మహబూబ్‌నగర రూరల్, మహబూబ్‌నగర్‌అర్బన్ , మద్దూర్, క్రిష్ణ మండలాల్లో ఆధార్ నమోదు అనుకున్న స్థాయి లేదు. ఈ నెల 31 చివరి గడువు కాగా, ఆలోపు ఈ మండల్లో పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ప్రధానంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు దీనిపై దృష్టి పెట్టడం లేదు. ప్రభుత్వ కేజీబీవీ గురుకుల పాఠశాలల్లో కూడా ప్రధానోపాధ్యాయులు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. ఆధార్ కార్డు లేదన్న సాకుతో కొందరు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యను ఎక్కువగా తప్పుడు లెక్కలు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రక్రియ పూర్తయితే వీటన్నింటికీ అడ్డుకట్ట పడనుంది.

గడువు 31

ఆలోగా విద్యార్థుల ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలి ● తద్వారా నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట
జిల్లాలో 1,850 పాఠశాలల్లో.. 2,25,942 మంది విద్యార్థులు ● ఇప్పటి వరకు 85.97 శాతం పూర్తి

అలసత్వం వహిస్తే చర్యలు

విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోంది. కొందరు హెచ్‌ఎంలు విద్యార్థుల సంఖ్యను హెచ్చు తగ్గులు చూపిస్తు ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు పంపుతున్నారు. ఆధార్ అను సంధానం పూర్తయితే నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసినట్లు అవుతుంది. ఈనెల 31 లోపుఅనుసంధానం పూర్తిచేయాలని ఎంఈవోలు, హెచ్‌ఎంలు, ప్రైవేట్‌స్కూళ్ల యాజమాన్యలతో కలెక్టర్, డీఈఓ ఇటీవల నిర్వహించిన సమావేశంలో సూచించారు.

గడువులోపు పూర్తి చేయాలి

చైల్డ్ ఇన్ఫోకు విద్యార్థుల ఆధార్ అనుసంధానం ఈ నెల 31లోపు పూర్తి చేయాలని ఆదేశించాం. ఇటీవల సమావేశాన్ని నిర్వహించి, ప్రైవేట్ పాఠశాలల యాజమానాలు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశాం. గడువులోపు పూర్తి చేయకుంటే సంబంధిత ఎంఈఓలు, హెచ్‌ఎంలపై చర్యలు ఉంటాయి. ప్రతి మండలంలో వంద శాతం నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలి.

● సోమిరెడ్డి, డీఈవో, మహబూబ్‌నగర్

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fabulous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.
లింగం : ఏమన్నాడేంటి?
సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.
లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్ ' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్ లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్ లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టోపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w	f	a	k	o	i	x	h	p	k
a	i	b	r	e	l	l	i	m	f
r	z	s	p	i	n	n	i	n	g
t	r	i	c	k	d	l	o	g	q
s	k	s	d	f	p	o	t	k	h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఆక్తి ▶ ....
2. డిరాబ ▶ ....
3. వియంష ▶ ....
4. క్కుఎవ ▶ ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ▶ ....
2. MBOB ▶ ....
3. WODO ▶ ....
4. DETI ▶ ....


రంగులు వేయండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

విరిలో ఉన్నా
కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్ : 1. ఆసక్తి 2. రాబడి 3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ : 1.HUNT 2.BOMB 3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
